
కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 16, ఆగష్టు 2025 16 పేజీలు






# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

- సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నాం
- ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేస్తున్నాం
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, కరీంనగర్ బ్యూరో ప్రభాత వార్త

రాష్ట్రంలో రైతాంగ సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ, బడుగు బలహీన వర్గా అభివృద్ధి ధ్యేయంగా నూతన పథకాలు అమలు చేసి వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ధ్యేయంగా పని చేస్తున్నా మని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యా జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాల, రైతాంగ ఉద్యోగుల విద్యార్థుల, మహిళల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం.

2 లో..

## రైతులకు సరిపడా యూరియా అందిస్తాం..

### రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్

కొడిమ్యాల, ప్రభాతవార్త: రైతులకు సరిపడా యూరియా అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు వ్యవసాయ సహకార సంఘంను ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా యూరియా అమ్మకాలు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.



2వ పేజీలో...

## దేశ సేవకు పునరంకితం కావాలి

### పోలీస్ కార్యాలయంలో ఘణంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.. ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: దేశ సేవకు పునరంకితం కావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్పీ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండావిష్కరణ చేశారు.



2వ పేజీలో...

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నాం

నూతన ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు ,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేస్తున్నాం

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలో రైతాంగ సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ,బడుగు బలహీన వర్గా అభివృద్ధి ధ్యేయంగా నూతన పథకాలు అమలు చేసి వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యతిథిగా విచ్చేసి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాల, రైతాంగ ఉద్యోగుల విద్యార్థుల, మహిళల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం.

## రేషన్ కార్డు...

ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా...భావోద్వేగం. ఈ ఏడాది జ్యూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాల్లా వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. "ఇందిరమ్మ రైతు భరోసా" కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశాం. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం.తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. గ్రీన్ ఛానెల్ లో నిధులు విడుదల చేస్తున్నాం. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నాం. స్థానిక సంస్థల్లో...విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్ 1 లో 15, గ్రూప్2 లో 18, గ్రూప్ 3 లో 26 కులాలను చేర్చాం. ఆరోగ్య శ్రీ కాంగ్రెస్ బ్రాండ్ స్కీం. మసకబారిన ఈ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చింది.యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోం. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే... శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు.. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా మీ ముందు ఉంచుతున్నాను.

## మహిళా ఆర్థిక సాధికారత:

జిల్లాలో ఇందిరా మహిళా శక్తి ద్వారా 461 యూనిట్లకు గాను 10 కోట్ల 21 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీంతో పాటు 53 మహిళా గ్రూపులకు 9 కోట్ల 14 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది. 226 స్వయం సహాయక సంఘాలకు 31 కోట్ల 70 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేయడం జరిగింది.మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 5 కోట్ల 1 లక్షా 68 వేల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 257 కోట్ల 63 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది. రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా 117 కోట్ల 47 లక్షల రూపాయల సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు మన జిల్లాలో 2 లక్షల 89 వేల 725 గ్యాస్ కనెక్షన్లకుగాను 237 కోట్ల 40 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం చెల్లించింది.

## ఇందిరమ్మ ఇండ్లు:

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల స్వంత ఇంటి కల నెరవేర్చేందుకు జిల్లాలో 10 వేల 659 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. మన జిల్లాలో 5 వేల 667 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అర్హులైన నిరుపేదలకు స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది. గృహ నిర్మాణాన్ని బట్టి దశల వారీగా లబ్దిదారులకు 13 కోట్ల 70 లక్షల రూపాయలు ఇప్పటికే చెల్లించడం జరిగింది.

## వ్యవసాయ శాఖ:

దేశంలో ఎన్నడూ జరగనిరీతిలో, ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతులకు ఋణ మాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. జిల్లాలో రైతు ఋణ మాఫీ పథకం కింద మొత్తం 80 వేల 515 మంది రైతులకు 721 కోట్ల 74 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగింది. అన్నం పెట్టె రైతన్నను ఆదుకొనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా సహాయాన్ని ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం అందిస్తోంది. ఈ పథకం కింద వానా కాలం సీజన్ కు గాను 2 లక్షల 25 వేల 406 మంది రైతులకు 243 కోట్ల 32 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది.

## భూ భారతి :

భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్త ఆర్వోఆర్ 2025 భూ భారతి చట్టం అమలు చేస్తున్నది. జగిత్యాల జిల్లాలో 20 మండల కేంద్రాలతో పాటు వివిధ రెవెన్యూ గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఇప్పటి వరకు 25 వేల 672 మంది రైతుల నుండి ధరఖాస్తులు స్వీకరించి భూ భారతి పోర్టల్ ద్వారా ఒక వేయి 472 అర్జీలను శాశ్వత పరిష్కారం చేయడం జరిగింది. మిగిలిన ధరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగంగా సాగుతోంది.

## పౌరసరఫరాల శాఖ :

జిల్లాలో ఇప్పటి వరకు 37 వేల 943 నూతన రేషన్ కార్డులను జారీ చేయడం జరిగినది. పాత రేషన్ కార్డులలో 72 వేల 459 మంది కుటుంబసభ్యులను కొత్తగా చేర్చడం జరిగినది. జిల్లాలోని మొత్తం 3 లక్షల 18 వేల 732 రేషన్ కార్డులకు గాను ప్రతి నెల 5 వేల 986 టన్నుల సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4 లక్షల 63 వేల 308 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.



# దేశ సేవకు పునరంకితం కావాలి:

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘణంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** దేశ సేవకు పునరంకితం కావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్పీ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాంబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో ఎస్ బిడిఎస్పి వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ,మెట్పల్లి డిఎస్పి రాములు, డిసిఆర్బి ఎస్బిఐటి కోర్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ,ఆరిఫ్ అలీ ఖాన్ , రఫీక్ ఖాన్ ,శ్రీధర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు, కిరణ్ కుమార్ , వేణు, సైదులు మరియు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ లు, డి పి ఓ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రైతులకు సరిపడా యూరియా అందిస్తాం..

రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు..

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** రైతులకు సరిపడా యూరియా అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు వ్యవసాయ సహకార సంఘంను ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా యూరియా అమ్మకాలు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రస్తుత అవసరాలకు సరిపడా యూరియా మాత్రమే కొనుగోలు చేయాలని అదేవిధంగా నానో యూరియా ఉపయోగించాలని నానో యూరియా పై అవగాహన కల్పించారు. రైతులు యూరియా బస్తాల పై ఆధారపడకుండా నానో యూరియా ఎకరానికి అర లీటర్ చొప్పున పిచికారి చేసుకోవడం వలన ఒక బస్తా యూరియా వరకు తగ్గించుకోవచ్చని దిగుబడిలో ఎలాంటి మార్పు ఉండదని తెలియజేశారు. ఇట్టి సందర్శనలో మండల వ్యవసాయ అధికారిని జ్యోతి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో రాజేందర్, రైతులు తదితరులు ఉన్నారు.



# మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు డబ్బులు పంపిణీ చేయాలి

సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో మత్స్యకారులకు చేప పిల్లలకు బదులుగా వాటి విలువను బట్టి డబ్బులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్రంలో మత్స్యకారులకు వారి వృత్తిపరంగా ప్రోత్సాహకానికి మత్స్య పారిశ్రామికసొసైటీ పరిధులలో ఉన్నటువంటి రాష్ట్రంలోని చెరువులు కుంటల విస్తీర్ణతను పరిగణలోకి తీసుకొని విత్తనానికి సంబంధించిన చేప పిల్లలను పంపిణీ చేయబడేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ వాస్తవానికి చేప పిల్లల పంపిణీకి సంబంధించి చేప పిల్లలను సమకూర్చుటకు గత నెల జూలై మాసంలో టెండర్ లు పిలువగా సంబంధిత చేప పిల్లల పంపిణీకి సంబంధించిన కాంట్రాక్టర్ అందరు రింగ్ కుమ్మక్కులయి పంపిణీ నిబంధనలు సడలింపచేసేవిధంగా ఎవరూ కూడా పాల్గొనకుండ వాయిదా వేయటము జరిగింది శుక్రవారం దినపత్రికలలో చేప పిల్లల పంపిణీకి సంబంధించి తిరిగి టెండర్ ప్రక్రియ చేపట్టబోతున్నట్టు ప్రకటన వెలుబడిందని ఇట్టి చేప పిల్లల పంపిణీకి సంబంధించి ఇప్పటికే జాప్యం కావటానికి తోడు చేప పిల్లల పంపిణీలో నాణ్యాతా ప్రమాణాలు పాటింపబడేవిధంగా చేప సైజు చెరువులలో చేప పిల్లల పంపిణీకి సంబంధించిన సంఖ్య లెక్క ప్రధానమని పంపిణీ చేయబడే చేప పిల్లల నాణ్యత సైజు సంఖ్య లెక్కకు సంబంధించి నిబంధనలు పాటింపచేయటం కష్టసాధ్యం ఇబ్బందికరమన్నారు.

## నేరాలు-దారుణాలు

# దొంగతనం జరిగిన 24 గంటల లోపే ముగ్గురు దొంగల అరెస్టు, రిమాండ్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



దొంగతనం జరిగిన 24 గంటల్లో దొంగలను పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఆర్.కృష్ణ మాట్లాడుతు ఈ నెల 13 న సాయంత్రం సుమారు 4.50 గంటల సమయం లో దొంగతనం జరిగిందని పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నిర్మల్ జిల్లాకు చెందిన పడాల స్రవంతి సిరిసిల్లకి పెళ్లికి వచ్చి తిరిగి నిర్మల్ వెళ్ళుటకు సిరిసిల్ల లోని పాత బస్టాండ్ కు వచ్చి బస్సు ఎక్కి తన హ్యాండ్ బ్యాగ్ చూసుకోగ హ్యాండ్ బ్యాగ్ జిప్ తెరిచి అందులో ఉన్న బంగారు నగల ప్లాస్టిక్ బాక్స్ కనిపించటం లేదన్నారు. అందులో సుమారు 14 తులాల బంగారు నగలు ఉన్నాయని, బస్సు ఎక్కే సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకుపోయరని పిర్యాదు చేశారని సీఐ తెలిపారు. దొంగతనం జరిగిందని 14న పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని పోలీస్ సిబ్బందిని మూడు బృందాలుగా ఏర్పరచి సీసీటీవీ కెమెరాల సహాయం తో నిందితులను గుర్తించి పట్టుకొని వారి వద్ద నుండి 14 తులాల బంగారు నగలను స్వాదిన పరచుకొని నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకి పంపించినట్లు సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె కృష్ణ తెలిపారు. నిందితులు గత కొద్ది నెలలుగా రద్దీగా ఉండే ప్రదేశాలలో జనాలతో కలిసి చిన్న చిన్న దొంగతనాలకి పాల్పడుతున్నారని వీరిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఇన్స్పెక్టర్ అభినందించినారు. వేములవాడ మండలం ఎదురుగట్లకు చెందిన వల్లాపు ఆంజనేయులు, వేములవాడ సాయినగర్ కు చెందిన సంకబల్లె రాజేశ్వరి, వేములవాడ విద్యానగర్ కు చెందిన దొక్క బాలవ్వలను అరెస్ట్ చేసి రిమాండు కు తరలించినట్లు తెలిపారు. ఈ దొంగల నుంచిస్మార్ట్ ఫోన్లు (5) బంగారు ఆభరణాలు (14 తులాల)లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు. సిరిసిల్ల పట్టణం లో ఎవరైనా మహిళలు బస్టాండ్ లలో గాని మార్కెట్ ఏరియాలో గాని రద్దీ ప్రదేశాలలో కి వెళ్ళినపుడు మీ యొక్క బంగారు ఆభరణాలు, డబ్బులను జాగ్రత్తగా పెట్టుకోవాలని అలాగే మీ చుట్టూ ప్రక్కల వారిని గమనించాలన్నారు. రద్దీగా ఉన్న సమయంలో బస్సు ఎక్కినట్లైతే చుట్టుపక్కల వారిని గమనించాలని చెప్పారు. ఇంటికి తాళం వేసి పని పై, పండగలకు వెళ్ళినట్లయితే పోలీస్ స్టేషన్ లో తప్పకుండ తెలుపాలని ప్రతి ఇంటికి తప్పనిసరిగా సీసీ టీవీ కేమేరాలు పెట్టుకో వలని, ఇండ్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టం పెట్టుకోవాలని ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉంటూ నేరనియంత్రణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సింగిల్ విండో చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఐటీ శాఖ మంత్రి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజన్నర్సింగరావు తల్లి మేనేని ప్రేమలత ఇటీవల దారుణ హత్యకు గురికాగా శుక్రవారం రోజున చిన్న కర్మ కార్యక్రమానికి రాష్ట్ర ఐటి శాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి మరణానికి గల వివరాలు తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాజుల శంకర్ గౌడ్, కేడీసీబి మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, నాయకులు తాళ్లపల్లి అంజయ్య, గంగయ్య మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఐకమత్యంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

-టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు

-జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఐకమత్యంగా ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవుతాయని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో, ధరూర్ క్యాంపులో గల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎందరో మహానుబావులు ఐకమత్యంగా పోరాడటం, ప్రాణత్యాగాలకు సైతం వెనుకాడకపోవడం వల్ల స్వాతంత్రం సిద్ధించిందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. రెండవసారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, దాదుల కమిటీ సభ్యులు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్ కుమార్, శ్రీకాంత్, జమీర్ అలీ, తాండ్ర శంకర్ గౌడ్ సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి బొద్దుపల్లి అంజయ్య, కొడిపెల్లి పురుషోత్తం రెడ్డి, అలిషెట్టి మదన్ మోహన్, కమలాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆరీఫ్, ముసిపట్ల దేవేందర్, సిరిసిల్ల రాజేందర్ శర్మ, సత్యనారాయణ, తోట హన్మంతు పటేల్, బైరీ రాజేష్, నారాయణ రెడ్డి, ఆనంద్, మారుతి, గంగాధర్, ఎండి జహీరొద్దీన్, షఫీ, ఫజల్, ఇక్రామొద్దీన్, సల్మాన్, సాబీర్, జిల్లా పాత్రికేయులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో లేగ దూడ మృతి

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండా గ్రామంలో చిరుత దాడితో లేగ దూడ మృతి చెందింది. వివరణ ప్రకారం గోవిందరావుపేట తండాకు చెందిన గుగులోతు పరుశురాములు అనే రైతు పొలం దగ్గర లేగ దూడను కట్టేసి ఇంటికి వచ్చాడు. శుక్రవారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లి చూసేసరికి లేగ దూడ మృతి చెంది కనిపించింది. ఈ విషయమై ఆటవిశాఖ అధికారులకు సమాచారం అందించగా అధికారులు చేరుకొని చిరుత దాడిలో మృతి చెందినట్లు గుర్తించారు ప్రభుత్వం రైతుకు నష్టపరిహారం అందించాలని మాజీ సర్పంచ్ జగన్ నాయక్ కోరారు

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక పురస్కారం

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క 2024-25 విద్య సంవత్సరం లో 10వ తరగతి ఉత్తీర్ణులై గణితంలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులకు గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు గంప కిరణ్ కుమార్ నగదు పారితోషకం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల సత్యరాజు నలుగురు విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచి స్థాయిలో నిలిచినప్పుడు ఉపాధ్యాయుల ఆనందం చాలా గొప్పగా ఉంటుందని, ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థుల విద్యార్థులను ప్రోత్స హించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మనం చేసే చిన్న చిన్న ప్రోత్సాహంతో విద్యార్థుల మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పై చదువులు చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతి నిధులు నవీన్ రావు పాత రమేష్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉద్దాల రాజశేఖర్ బోయినిపెల్లి చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు సంగనభట్ల సునీల్ కుమార్ సంఘన బట్ల అనురాధ, కేశవనేని మోనిక మరియు వైష్ణవిలు పాల్గొన్నారు.

# విశ్వకర్మ గాయత్రి భవన్‌లో ఘనంగా స్వతంత్ర వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని విశ్వ కర్మ గాయత్రి భవన్ యందు జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘము అధ్య క్షులు ఇల్లెందుల దుల రాజు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి గంగాప్రసాద్ జిల్లాఉపాధ్యక్షులు బొం దుకూరి అగయ్య సహాయ కార్యదర్శి బెజ్జరాపు శ్రీధర్ కోశాధికారి బెజ్జరాపు భూమాచారి కార్యవర్గ సభ్యులు కట్ట నవీన్, ఈశ్వరోజు శ్రీకాంత్, తు మ్మనపెల్లి పూరుషోత్తం, పాంచాల ప్రభాకర్, కట్ట విజయ్ కుమార్, కట్ట నవీన్ కుమార్, పాంచాల శ్రీనివాస్, ఇందురి సత్యం, నవుండ్ల రాజమౌళి, కలికోట నర్సింహా చారి, దురశెట్టి చంద్రశేఖర్, కలికోట సంతోష్, కట్ట శ్రీ ని వాస్, ఇలెందుల నర్సయ్య, కొమోజు సత్యనారాయణ కాన్నోజు గంగాధర్, ముమ్మాడి శ్రీనివాస్, మండలోజు శ్యామ్, తుమ్మనపెల్లి రాజేష్ మరియు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# విశిష్ట సేవలకు సేవా పథకంకు ఎంపిక

సారంగాపూర్ ప్రభాత వార్త :




సారంగపూర్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ హైమద్ మోయినోద్దీన్ పోలీస్ లో చేసిన సేవలకు గాను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా సేవా పథకం ను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వారికి అందజేశారు ఇందుకు గాను హెడ్ కానిస్టే బుల్ హైమద్ ను తోటి పోలీసు ఉద్యోగులు ఆయన్ని అభినందించారు.

# గల్లీ గల్లీలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కనుల పండుగగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా పతాకావిష్కరణలు దేశభక్తితో నిండిన కోరు**

**కోరుట్ల, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. పట్టణంలోని గల్లీ గల్లీలో మువ్వన్నెల జెండా ఎగురవేసి ఉత్సాహంగా గడుపు కున్నారు. మూడు రంగుల జెండాతో కోరుట్ల పట్టణమంతా ముస్తాబు కావడంతో పట్టణ మంతా దేశభక్తితో నిండిపోయింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జువ్వాడి నర్సింగరావు, టిఆర్ఎస్, బిజెపి, టిడిపి, సీపీఎం కార్యా లయాలతో పాటు పలు యువజన కుల సంఘాల ఆధ్వర్యం లో జాతీయ పతాకావిష్కరణలు చేపట్టారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య, పోలీస్ స్టేషన్లో సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, ఎం ఆర్ సి కార్యాలయంలో ఎంఈఓ నరేశం, ఆయా వార్డుల్లో ఆయా యువజన సంఘాల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పతాకావిష్కరణ







చేపట్టారు. వీరితోపాటు పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చేపట్టారు. పలు విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆయా పాఠశాల విద్యార్థులచే పురవీధుల్లో విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కుల, యువజన సంఘాల నాయకులు, పలు పాఠశాలల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

**మండలంలో...**కోరుట్ల రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీలు, యువజన సంఘాల, కుల సంఘాల నాయకులు జాతీయ పతాక ఆవిష్కరణ చేపట్టారు. పలు పాఠశాలల విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

**మేడిపల్లి, భీమారంలో...**మేడిపల్లి, భీమారం: మండలం లోని పలు గ్రామాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యా లయాలతో పాటు గ్రామపంచాయతీలు, యువజన సంఘాల, కుల సంఘాల నాయకులు జాతీయ పతాక ఆవిష్కరణ చేపట్టారు. పలు పాఠశాలల విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో పలు పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు,కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# త్రిశక్తి ఆలయంలో దుర్గా మాత అమ్మవారికి అభిషేకం

**కోరుట్ల, ప్రభాతవార్త :**


కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం మరియు చండీ హోమం, అనంతరం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించు కొని, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణ మాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం శివపార్వతుల కళ్యాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసమని, లక్షీ మ్రదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ అన్నారు. తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే అన్నారు. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమ్తైన మాసంగా భావిస్తారని, ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారన్నారు.శ్రావణ



సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదేనని, ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, ముల్క గంగాధర్ కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో పర్యటించిన ఎంపి ఈటల రాజేందర్

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలో శుక్రవారం మాజీ మంత్రి, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ పర్యటించి ఈ సందర్భంగా మండలంలో పలువురిని పరా మర్శించారు. గూడూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన కొండపాక మహేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహేష్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అదే విధంగా పాక చంద్రు, మొండయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా అంకతి సదానందం రిటైర్డ్ టీచర్ తండ్రి అంకతి వైకుంఠం ఇటీవలే మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపి ఈటల రాజేందర్ పర్యటన సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ఎంపి ఈటల రాజేందర్ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఉత్తమ సేవా పురస్కారాలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల పోలీస్ స్టేషన్ రైటర్ లావుడ్య మోహన్, కమలాపూర్ మండల ఎంపిడిఓ గుండె బాబులకు అరుదైన గౌరవం దక్కింది. వారు విధి నిర్వహణలో చూపిన అంకితభావం, అందించిన సేవలకు గాను ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారాలను అందుకున్నారు. ఈ పురస్కారం వారికి 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న లభించింది. ఈ అవార్డును లావుడ్య మోహన్ కు హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, కమిషనర్ వరంగల్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ చేతుల మీదుగా, ఎంపిడివో బాబు కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా కలెక్టరేట్లో అందుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ ను కమలాపూర్ సిఐ హరికృష్ణ, ఎస్ఐలు వీరభద్ర రావు, మధు, సిబ్బంది అభినందించారు. అలాగే ఎంపిడివో బాబు ను కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# కోరుట్ల వార్త



## పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

**మల్లాపూర్, ప్రభాతవార్త :**



మండలంలోని రేగుంట గ్రామంలో పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన పాఠశాల టాప్ త్రీ విద్యార్థులకు వాయుపుత్ర యూత్ నుంచి శుక్రవారం నగదు ప్రోత్సాహకం అందించారు.. మొదటి టాపరుకు 5555, రెండవ టాపరుకు 3333, మూడవ టాపరుకు 2222 అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బండారి వెంకటేష్, మూడంపల్లి రమేష్, వేములవాడ దేవరాజం, కొత్తపల్లి అశోక్, తీట్ల రాజేష్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్, ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ముందుగా మల్లాపూర్ మండలం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ భూమేష్, ప్రభుత్వ పాఠశాలలో నరసయ్య, తాసిల్దార్ కార్యాలయంలో రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ కార్యాలయంలో నాయకులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, జలపతి రెడ్డి, సోమ అశ్విన్ కుమార్ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు వివిధ స్వతంత్ర సమరయోధుల వేషధారణలో గ్రామస్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ సురేశ్, ఎంపిడివో బాబు, సిఐ హరికృష్ణ, ఎంఈవో శ్రీధర్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం, కమలాపూర్ మండల మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండాను ఎగురవేసి అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.... భారత స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎందరో మహానీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వారి పోరాట ఫలితాన్ని ఎన్ని తరాలైనా మర్చిపోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఆర్ఐ లు, సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, కార్యదర్శులు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, ప్రజా ప్రతి నిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
-భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి
- రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండము కమిషనరేట్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సాయుధ పోలీసుల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశమంతటా ఈరోజు ఆనందం గా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, భారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరి పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్పూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు.ఈ సందర్భంగా విధి నిర్వహణ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఓ శ్రీనివాస్, సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, సంధ్య, సిసి హరీష్, వివిధ వింగ్స్, సిపిఓ, ఎఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకెనపల్లిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గాదె సుధాకర్ ఆధ్వర్యంలో 79 స్వతంత్ర దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధులను స్మరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మర్రి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, పిట్టల మంజుల, ఉప్పులేటి మల్లమ్మ, గెల్లు కుమార్, జిట్టావేణి కుమార్, బరిగేలా సతీష్, సున్నం కనుకయ్య, ఐలవేణి భీమయ్య, సున్నం నరేందర్, అగ్గి బుమేష్, గెల్లు చేరాలు (కుమార్), రాయబోష్, అడ్లూరి కర్ణాకర్, ఉప్పులేటి సాయి, ఉప్పులేటి రాజేందర్, నంది శేఖర్, ఉప్పులేటి శేఖర్ తదితరులున్నారు.

# మెగా రక్తదాన శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.గోదావరిఖని ప్రధా చౌరస్తాలో జరిగిన ఈ శిబిరానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో 70 మంది యువతీ, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# బయో వ్యర్థాలను బయటపడవేస్తే కఠిన చర్యలు

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
అదితి ఆసుపత్రికి లక్ష ,సత్యం ఆసుపత్రికి రూ. 50,000, వెంకట సాయి ల్యాబ్ కు రూ.10,000 రూపాయల జరిమాన

గోదావరిఖని,ప్రభాతవార్త:



ప్రజారోగ్య విభాగం అధికారులు గురువారం తనిఖీలు చేసి హానికర చెత్త బహిరంగ ప్రదేశాలలో వేసిన వైద్య సంస్థలకు జరిమానా విధించారు. ప్రమాదకరమైన బయో మెడికల్ వేస్ట్ ను బయట పడవేసిన లక్ష్మీనగర్ లోని శ్రీ అదితి హాస్పిటల్ కు ఒక లక్ష రూపాయలు , సత్యం హాస్పిటల్ కు యాభయ్ వేల రూపాయలు , వెంకట సాయి క్లినికల్ లాబ్ కి పది వేల రూపాయలు జరిమానా విధించారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం గంగా నగర్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి బయట పడ వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని , నిషేధిత ప్లాస్టిక్ సంచులు , డిస్పోజబుల్ గ్లాసులు వాడవద్దని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉపయోగిస్తున్నా, చెత్త బహిరంగ ప్రదేశాలలో వేసినా జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్లు సంపత్ , అశోక్ , సోమేశ్వర్ , ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయ మార్గంలో తెలంగాణ సాధించిన మహ నాయకులు కేసీఆర్

పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యమని వారి ఆశయాల సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తిలక్ నగర్ 37 వ డివిజన్ సీనియర్ సిటిజన్ హాల్ తిలక్ నగర్ టౌన్ ఆటో స్టాండ్ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ గారు గాంధేయ మార్గంలో ఎలాంటి హింసకు తావు లేకుండా స్వాతంత్రం తీసుకువచ్చారని చెప్పారు. కెసిఆర్ గారి పాలనలో 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి గాదం విజయ పెంట రాజేష్ నాయకులు గోపు అయులయ్య యాదవ్ నడిపెల్లి మురళీధర్ రావు అచ్చ వేణు వడ్డెపల్లి శంకర్ చెలకలపల్లి శ్రీనివాస్ నీరటి శ్రీనివాస్ పిల్లి రమేష్ యాసర్ల తిమె తి మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ దొమ్మేటి వాసు బుర్ర వెంకటేష్ ఆవునూరి వెంకటేష్ కిరన్ జీ రామారాజు బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల పోరాటమే దేశ స్వాతంత్ర్యం

కెసిఆర్ ఆలోచనా పోరాట త్యాగాలతోనే తెలంగాణ

గోదావరిఖని,ప్రభాతవార్త:



గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్పాటు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుబావుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్రం వచ్చిందన్నారు. అదే స్పూర్తితో తెలంగాణ యువకుల ఆరాధ్య దైవం కేసిఆర్ ఆలోచన రూపకల్పనతో శాంతియుత ఉద్యమం ద్వారా తెలంగాణ సాధించుకున్నామని, అభివృద్ధి చేస్తున్న సమయంలో అబద్ధాలు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను రైతులను హామీలు అమలు చేయక నట్టేట ముంచిందని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గం లో కూడా పేద ప్రజల వైద్యానికి 500 కోట్ల రూపాయలతో వైద్య కళాశాల అనుబంధంగా ఆసుపత్రి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిల పడ్డదని ఇంకా మాయమాటలు చెప్పేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. తిరిగి బంగారు తెలంగాణ సాధనకు కెసిఆర్ మరోమారు ముఖ్యమంత్రి కావడమే తెలంగాణ ప్రజల ముందున్న కర్తవ్యం అని ఆ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రామగుండం మాజి ఆప్షన్ నెంబర్ తస్నీమ్ భాను జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, నడిపెల్లి సాయికుమార్, అనుముల కళావతి, పర్స స్వాతి, కొండ సురేష్, బూరుగు వంశీకృష్ణ, ఉస్మాన్, మోబిన్, పోయిల రవి, ఉదయ్, కదార్ల శ్రీధర్, రోడ్డ సంపత్, గుంపుల లక్ష్మి, అల్లి గణేష్, షరీఫ్, వాసాల రమేష్, శ్యామ్, యుగంధర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్వర్ణకార సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు గోదావరిఖనిలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం రామగుండం కార్పొరేషన్ ఏరియా నాయకులు ఎమ్మెల్యేను కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, ఎఎల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొండపర్తి నరహరి, కట్ట నగేష్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ప్రశంసాపత్రం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టిపిసి టౌన్షిప్ లోని సెయింట్ క్లేయర్ పాఠశాలలో పనిచేస్తున్న సాల్మన్ రాజు ను ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. ఎన్టిపిసి విద్యుత్ సంస్థ అధికారులు స్వాతంత్ర దినోత్సవం శుక్రవారం రోజున ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

# మెట్‌పల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి టౌన్, మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త :

మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో త్యాగనీయుల కృషి ఫలితంగా ఈనాడు మనం స్వాతంత్ర్య ఫలాల్ని అనుభవిస్తున్నామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటిల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతుల్ని అందజేశారు. ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రామదాసు, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, ఈసి కార్యవర్గ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. టిపిసిసి నాయకులు వెంకట్రావుపేట్ 11వ వార్డు ఇంచార్జ్ మాజీ సర్పంచ్ హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ప్రవేట్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో వేడుకలు కు ముఖ్యఅతిథిగా జువ్వాడి నర్సింగ రావు జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బెజ్జారపు శ్రీనివాస్ వర్కింగ్ కమిటీ మెంబర్ సాగర్, జనరల్ సెక్రెటరీ క్రాంతి,నరేష్, రాము, మరియు కాంగ్రెస్ నాయకులు కంబ సురేష్, పొట్ట ప్రేమ్,యామ రాజయ్య, అబ్దుల్ హాఫీజ్, సిబ్బంది సుద్దాల సుజాత,మనిషా, సింధు, దీపిక, నితిన్, సుమంత్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.మెట్పల్లి మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో కార్యాలయంలో 15 ఆగస్టు పురస్కరించుకొని పట్టణ మహిళా



సమాఖ్య అధ్యక్షురాలు బబ్బురు లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సిబ్బంది పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో :భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మేట్ పల్లి పట్టణంలోని దాము ఇంటి వద్ద జాతీయ జెండా ను ఎగరవేసిన బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ కార్యక్రమాల్లో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, నరేందర్ రెడ్డి,చింతల శ్రీకర్ గౌడ్, చెట్లపల్లి మీనా ,మద్దెల లావణ్య, సదాశివ్,కృష్ణమాచారి, గంప శ్రీనివాస్,కొల్లెపు శ్రీనివాస్,శంకర్, జగన్ ,పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేటివిజయ్, కుడుకల రఘు, బోడ్ల నాగేష్,నందకిషోర్,జుంగులా అనిల్, సుంకే అశోక్, జెట్టి రూపేష్,కలాలి రాజిరెడ్డి, బోడ్ల ఆనంద్, లక్ష్మణ్ ,బోడ్ల నరేష్, రమేష్ యాదవ్,కలిగోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్,దత్తు, ముక్కనరేష్ ,హనుమాన్లు ,శ్రీనివాస్, అంజయ్య, రాజేశ్వర్,హరీష్, బీజేపీ,బీజేవైఎం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీనివాస్

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీనివాసన్ నియా మకం అయ్యారు. ఇందుకు సంబందించిన ఉత్తర్వుల్ని ఆయన గురువారం అధిష్టానం నుంచి అందుకున్నారు. ఈ సందర్బంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ మాట్లాడుతూ, తనకి అప్పజెప్పిన పార్టీ బాధ్యతలు క్రమశిక్షణ తో నిర్వహిస్తానని, జిల్లాలోని ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మన ఎంపీ అర్విద్ ధర్మపురి , రాష్ట్ర పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగా రెడ్డి కి, బీజేపీ రాష్ట్ర నాయకులు పైడిపల్లి సత్యనారాయణ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు డా రాచకొండ యాదగిరి బాబు ల కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటం నాగరాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ బెజ్జారపు నవీన్, మెట్పల్లి ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారి శివకుమార్, కోశాధికారి దురిశెట్టి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి కోరు కంటి విజయకుమార్, జిల్లా నాయకులు ముదాం శ్రీనివాస్, స్మరణ్ బాబు, నాయకులు స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పిడిసీల్‌లో పలువురికి ఉత్తమ ఉద్యోగుల అవార్డు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ సంస్థలో నీ పలువురు విద్యుత్ సిబ్బందికి ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాలు ఎస్ ఇ బొంకుర్ సుదర్శనం చేతుల మీదుగా అందుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఏ ఎల్ ఎం లు కస్తూరి శ్రీనివాస్ శ్రీరాములపల్లె ,గంగాపూర్ నల్ల లింగేశ్వర్,చిల్వాకోడూర్ సబ్స్టేషన్ పరిధిలో ఏ ఎల్ ఎం లు శ్రీకాంత్ అబ్బాపూర్,నరేష్ బొంకుర్,అన్మెండ్ వర్కర్లు సిరికొండ చంద్రశేఖర్,రమేష్ యశ్వంతరావుపేట్, పెగడపల్లి మండలం ఎల్లాపూర్ ఎఎల్ఎం దోమల ఆనందం లు అందుకున్నారు ఈ సందర్భంగా వారికి తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

ధర్మపురి ,ప్రభాతవార్త:

శ్రావణమాసం శుక్రవారం పర్వదినం సందర్భంగా స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహిళ భక్తులచే కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఉదయం వేళలో మహిళలు లక్ష్మి అష్టోత్తరం, దుర్గ అష్టోత్తరంతో సామూహిక కుంకుమార్చన నిర్వహించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు అమ్మవారికి హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ ప్రోత్సాహక బహుమతులు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం దోనూరు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో గత విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు స్థానిక ఎంఈఓ సీతాలక్ష్మి తన భర్త శేషగిరి తో కలిసి రూ. 24 వేలు నగదు బహుమతి పంపిణీ చేశారు పాఠశాలలో గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున నగదు బహుమతి అందించగా, అత్యధిక హాజరు శాతం సాధించిన ఇరువురు విద్యార్థులకు రూ. 3 వేలు నగదును బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు తమ వంతు కృషిగా ఇట్టి బహుమతులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

## విద్యార్థులకు పారితోషకం అందజేత

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఏడ్మాల లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్పల్లి పట్టణంలో గల 4 జిల్లా పరిషత్ పాఠశాలలు, 2 రెండు గురుకుల పాఠశాలలు చదువుతున్న 7,8,9వ తరగతులలో ప్రథమ స్థానంలో ర్యాంకు పొందిన విద్యార్థులు, విద్యార్థినీలకు క్లాసుకు ఒకరి చొప్పున ఒక్క పాఠశాలకు ముగ్గురు విద్యార్థులకు ఒక్కరికి 500 రూపాయల చొప్పున మొత్తము 18 మంది విద్యార్థులకు 9000 వేల పారితోషికం అందజేయడం జరిగినది. అలాగే మెట్పల్లి మండలంలలో గల జిల్లా పరిషత్ పాఠశాలలలో 11 పాఠశాలలు వెల్లుల్ల, జగ్గాసాగర్,ఆత్మకూర్, విట్టం పెట్, మెట్ల చిట్టాపూర్, బండ లింగాపూర్, రాజేశ్వరరావు పేట్, సత్తక్కపల్లి,మేడిపల్లి,వేంపేట్, కొండ్రావుపేట్, పాఠశాలలలో ఒక్క స్కూలుకు ముగ్గురి చొప్పున ఒక్కరికి 500 రూపాయలు మొత్తము 33 మందికి 16,500 నగదు అందజేయడం జరిగినది. ఇట్టి పారితోషికం 51 మంది విద్యార్థిని, విద్యార్థులకు నగదు పారితోషితం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ట్రస్టు కార్యనిర్వాహణ అధికారి ఎం విక్రమ్,జూనియర్ అసిస్టెంట్ కూకట్ల రాజేందర్, ట్రస్ట్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి మరియు ప్రతి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:





79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలం లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవీందర్, ,ఎ్మడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కిరణ్ కుమార్,పీహెచ్సీ లో డాక్టర్ నరేష్, ఐకేపీలో ఏపిఎం రవి వర్మ, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మోహన్ రెడ్డి, చేశారు. ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్ ,జమున సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించినట్టు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులచే ప్రభాత భేరి ర్యాలీ నిర్వహిస్తూ దేశభక్తి నినాదాలతో కోలాటంతో ఉత్సాహంతో నిర్వహించడం జరిగిందన్నరు.పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జపాక సుదర్శన్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించరు. . విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదాణం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్, మాజీ సర్పంచ్ గర్శకుర్తిశిల్ప రమేష్, ఉప సర్పంచ్ హరీష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్,ఉపాధ్యా యులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బి. స్వరూప, బి .లలిత, షేక్ రజియా, మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ

లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 15**





ప్రభాతవాద్దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీజిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు ప్రతి ఒక్కరు తెలియజేయాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను అది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూదేశ వ్యాప్తంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఉన్న భారతీయులు అందరూ ఎంతో సగర్వంగా స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారనిబ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ అనేక మంది కలసి అనేక పోరాటాలు చేసి స్వతంత్రన్నీ సాదించుకున్నామని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక దేశంలో అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందనిఇందిరమ్మ అంటే నే ఇండియా అనేలా ఆనాడు ఇందిరా గాంధీ పరిపాలన చేశారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, గరిబి హఠావో, బ్యాంక్ ల జాతీయకరణ ,గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశారని వివరించారు. రాజీవ్ గాంధీ,పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి వారి నాయకత్వంలో దేశంలోని ఆర్థిక వ్యవస్థ గాడిలో పెట్టడం జరిగిందన్నారు. నాలుగు కోట్ల మంది స్వరాష్ట్ర ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ నిజం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు,ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,ప్రతి పౌరుడు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ ప్రజలకు చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం తంగళ్ళపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు,పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జయంత్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ నారాయణ, సిరిసిల్ల,నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బండి దేవదాస్, కోడూరు భాస్కర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉపేందర్ చారి,మండల కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కార్యాలయాల్లో టోనీ, రాజన్న, శ్రీధర్ రావ్ లు జాతీయ జెండాను ఎగరవేశారు.ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు గ్రామాలలో విద్యార్థులతో ముందుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు.జాతీయ నాయకుల పిల్లల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



స్థానిక పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కృష్ణాష్టమి జన్మదిన సందర్భంగా ముందస్తు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితం చాలా అమూల్యమైనదని ఆ జీవితం నుండి చాలా విషయాలు మనం నేర్చుకోవచ్చున్నారు. ఏ సమస్యకైనా సొల్యూషన్ శ్రీకృష్ణ గీతలో ఉంటుందని మన జీవితంలో గీత చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కృష్ణ, గోపిక వేషధారణలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## ఉత్తమ సేవలకు పంచాయతీ కార్యదర్శికి ప్రశంస పత్రం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి సమీర్ ప్రశంసా పత్రం



అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించి ప్రశంసా పత్రం అందుకున్న పంచాయతీ సెక్రెటరీ సమీర్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు..

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రాఘవేందర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కొమిరిశెట్టి విజయ, పోలీస్ స్టేషన్లో ఎస్సై రమాకాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ, పంచాయతీ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మండల కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కార్యాలయాల్లో అధ్యక్షులు హమీద్, కోడె రమేష్, పాప గారి వెంకట స్వామి గౌడ్ లతోపాటు పలు స్వచ్ఛంద ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు గ్రామంలో ముందస్తుగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ నాయకుల వేషాధారణ పలువురిని ఆకట్టుకున్నాయి.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఇల్లంతకుంట మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు, పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఫారూక్, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఐరెడ్డి చైతన్య,రక్షక భట కార్యాలయములో ఎస్సై అశోక్,వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ దేవరాజం,సహకార సంఘములో చైర్మన్ తిరుపతి రెడ్డి,మండల కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కార్యాలయాల్లో భాస్కర్ రెడ్డి, అనిల్,నర్సింహా రెడ్డి లు జాతీయ జెండాను ఎగరవేశారు.ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు గ్రామాలలో విద్యార్థులతో ముందుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. జాతీయ నాయకుల పిల్లల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి.

## నూతన ధవాఖాన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండల కేంద్రములో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ధవాఖాన పనులను స్థానిక ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. పనుల నాన్యతలో ఎలాంటి తేడాలు రాకుండా నిర్మించాలని గుత్తేదారుకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించిన సమయములో పూర్తి చేయాలన్నారు. అనంతరం కంది కట్కూరు గ్రామములో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఎరువుల దుకాణా న్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి శేషాద్రి,ఎపిఎమ్ లతా మంగేశ్వరి, నాయకులు భాస్కర్ రెడ్డి, ఐలయ్య, ఆనంద రెడ్డి,పసుల వెంకట్, అంజయ్య,మల్లేశం, పుష్పలత,మామిడి రాజు,అమర్ గౌడ్ విజయ్, ఉన్నారు.

# కష్టించి పని చేసిన వారికి గుర్తింపు వస్తుంది

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కష్టించి పని చేసినవారికి గుర్తింపుతో పాటు, అవార్డులు వస్తాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలను అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు జిల్లా నుండి ఎంపిక అయిన 25 మంది పోలీస్ అధికారులు సిబ్బంది కి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పతకాలు అందజేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తూ విధులు నిర్వహించాలని సూచించారుసేవా పథకం అందుకున్న అధికారులు బి రాములు హెచ్సి 136 సారంగాపూర్ పిఎస్ ఈ ఉపేందర్ రాజు, హెచ్ సి 679, డి ఎస్ బి జగిత్యాల అహ్మద్ మొయినుద్దీన్ హెచ్ సి 3361 సారంగాపూర్ ఎండి.నసీముద్దీన్, ఎ ఆర్ హెచ్ సి2880, డిఎ ఆర్ జగిత్యాల ఎ.శంకరయ్య, హెచ్ సి2367, డిఎస్ బి జగిత్యాల సయ్యద్ తకియుద్దీన్, ఏ ఆర్ ఎస్ ఐ 2732, డి ఎ బి జగిత్యాల్ వై.పోచయ్య, ఏ ఆర్ హెచ్ సి 2718,డి ఏ ఆర్ జగిత్యాల బి.మోహన్‌లాల్, ఏ ఆర్ హెచ్ సి2817, డి ఏ ఆర్ జగిత్యాల ఎండి.జమీల్ అహ్మద్, 771, మెట్పల్లి పి ఎస్ జి.నర్సింహారెడ్డి ఏఎస్ఐ 1929, మేట్పల్లి పి ఎస్ ఎస్.బిక్షపతి ఏఎస్సై 1915, కథలాపూర్ పి ఎస్ ఎం.సత్తయ్య ఏఎస్ఐ 2249 కోరుట్ల పి ఎస్ ఎస్.శ్రీనివాస్, ఏ ఆర్ ఎస్ ఐ7398 డి ఏ ఆర్ జగిత్యాల ఎం.మల్లారెడ్డి, హెచ్ సి1996, మల్లియాల్ పి ఎస్ ఎ.నీలా నాయక్, హెచ్ సి2380, కథలాపూర్ పి ఎస్ డి.శ్రీనివాస్, హెచ్ సి 412, కథలాపూర్ పి ఎస్ జి.రవి హెచ్ సి 2350, మల్యాల పిఎస్ ఎండి.ఇలియాస్ అహ్మద్, హెచ్ సి1702, మేడిపల్లి పి ఎస్ ఎస్.నాగన్న, ఏ ఆర్ హెచ్ సి 2815, డి ఏ ఆర్ జగిత్యాల జి.మల్లా రెడ్డి, ఏ ఆర్ హెచ్ సి306, డి ఎఆర్ జగిత్యాల కె.రాజమోళి, హెచ్ సి359,గొల్లపల్లి పి ఎస్ ఎస్. తనోబా, హెచ్ సి2325 ఇబ్రహీంపట్నం బి.ప్రకాష్, హెచ్ సి2470, మేట్పల్లి పి ఎస్ ఉత్తమ సేవాపథకం పథకం అందుకున్న అధికారులు ఎం రామస్వామి ఏ ఆర్ ఎస్ ఐ 7267, డి ఏ ఆర్, జగిత్యాల ఎ శ్రీనివాస్ హెచ్ సి2207 మేడిపల్లి పిఎస్ లకు పోలీస్ పథకాలు అందజేశారు

## జగిత్యాల వార్త



## సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ పెన్షనర్స్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరుగురు వయో వృద్ధులకు వినికిడి యంత్రాలను హరి ఆశోక్ కుమార్ సంఘాల తరపున అందజేశారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర స్ఫూర్తితో సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ,టీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్,అర్బన్ తహశీల్దార్ అరుణ్,సీనియర్ సిటీజేన్స్ జిల్ల కోశాధికారి వేల్మూల ప్రకాష్ రావు, పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,పూసాల ఆశోక్ రావు,గంగాధర్, నారాయణ,సంజీవ రావు,గంగ రెడ్డి,దుబ్బేష్,దిండిగాల విట్టల్, కిషన్, ప్రసాద్,సయ్యద్ యూసుఫ్,సత్యనారాయణ,జలజ,రాధ,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్-ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి ్మ సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం శ్రావణ మాసం, శుక్ల పక్షం, నాల్గవ శ్రావణ శుక్రవారం సప్తమి పర్వదినం పురస్కరించుకొని, 50 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది.యిట్టి చీరలను బహుకరించిన వారువడ్లగట్ట గోపి స్వాతి దంపతులు.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, లత, ప్రసన్న, రజిత, పద్మావతి, తార, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి విద్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ కేంద్రంలోని జాగృతి విద్యా విహార్ పాఠశాలలో కరస్పాండెంట్ జంగిలి తిరుపతి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాజీ ఎంపీపీ జంగిలి రాజిరెడ్డి పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి. చిన్నారులు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు దేశ మహానుభావుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




## బీర్ పూర్ మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ సుజాత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భీమేష్, వ్యవసాయ ఆఫీస్ లో ఏవో ప్రదీప్,వినోద్,శిరీషలు,విద్యాధికారి కార్యాలయంలో, ఎం.ఈ.ఓ నాగ భూషణం, సహకార సంఘాలలో చైర్మన్లు,పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ రాజు, మరియు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు కార్యదర్శులు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు , మండలంలోని వివిధ సంఘ భవనలలో సంఘ అధ్యక్షులు, జాతీయ పతాకఆవిష్కరణ చేశారు. విద్యార్థులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీచేసి స్వాతంత్రం సాధించిన మహానుభావుల గొప్పతనాన్ని గురించి తెలియజేశారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండల రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నలువల రాజయ్య, గంగాధరి గంగ నరసయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్, బత్తిని లక్ష్మణ్ నక్క నరేష్ సంజీవ్ శ్రీధర్చక్రి ఈదుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర బి.ఎస్ లత, జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పశువైద్య ఉప కేంద్రంలో జెండా ఆవిష్కరణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస పశువైద్య ఉప కేంద్రంలో 15 ఆగస్ట్ 2025 సంవత్సరం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబార్డినేట్ అనిత ఉపాధ్యాయుడు బ్రహ్మశ్రీ తుమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు స్కూల్ విద్యార్థినిలు పలువురు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై జాతీయ జెండా ఆవిష్కరణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ అరుదైన దృశ్యం కనిపించింది అనుపురపు మునీందర్ గౌడ్ తన కులవృత్తి అయిన తాటి చెట్టుపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నాడు ఈ అరుదైన దృశ్యాన్ని చూసిన గౌడ సంఘ సభ్యులు ప్రజలు గౌడన్నదేశభక్తిని ప్రశంసించారు



# అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందనీ రాష్ట్ర ఐ.టి, ఎలక్ట్రానిక్స్,పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఏడాది జ్యూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాప్కాలె వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59



ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్ 1 లో 15, గ్రూప్2 లో 18, గ్రూప్ 3 లో 26 కులాలను చేర్చాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చింది. యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే... శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే "తెలంగాణ రైజింగ్ 2047. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. ఈ వానాకాలం65 వేల 312 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. అవసరాన్ని బట్టి మరిన్ని ఎరువులు తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. "రైతు బీమా ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో వివిధ కారణాలతో మరణించిన రైతు కుటుంబాలకు 23 కోట్ల 45 లక్షల రూపాయల బీమా సొమ్మును అందజేసి ఆర్థిక చేయూత కల్పించడం జరిగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా జిల్లాలోని 12 వేల 483 వ్యవసాయ కూలీల కుటుంబాలకు 7 కోట్ల 48 లక్షల 98 వేల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు జిల్లాలో ఇంటి స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న 11 వేల 575 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే 5 వేల 672 ఇండ్ల నిర్మాణం ప్రారంభమై వేగంగా పనులు జరుగుతున్నాయి. గృహ నిర్మాణాన్ని బట్టి దశల వారీగా లబ్దిదారులకు 32 కోట్ల 30 లక్షల రూపాయలు ఇప్పటికే చెల్లించడం జరిగిందన్నారు.రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న పార్లమెంటు, శాసన మండలి,శాసన సభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధి కారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధి కారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, జర్నలిస్టులకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.

# కరీంనగర్ వార్త

## కరీంనగర్ వార్త యూనిట్ ఆఫీస్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :**



కరీంనగర్ వార్త యూనిట్ ఆఫీస్ అల్గునూర్ లో శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ వార్త ప్రతినిధి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతకావిష్కరణ జరిగింది. అనంతరం యూనిట్ సిబ్బంది స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫీస్ సీటీపి ఇంచార్జి చిందం వెంకటేష్, శేఖర్, రమేశ్,వేణు, రంజిత్ కుమార్,భాను, ప్రసాద్, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ పాలక వర్గాల గడువు పొడిగింపు

**ఎమ్మెల్యే కవ్వంపల్లికి కృతజ్ఞతలు : సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్ రావు**

**మానకొండూర్, ప్రభాతవార్త:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) ల పాలకవర్గాలగడువును రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. గురువారం తో సంఘాల కాల పరమతి మూగియ గా రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు సొసైటీ చైర్మన్, పాలకవర్గాల పదవి కాలం పొడిగీస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సొసైటీ పాలకవర్గం పదవి కాలం పొడగించిన సందర్భంగా మానకొండూరు సొసైటీ పి ఐ సి డైరెక్టర్, కాంగ్రెస్ నేత వాల అంజిత్ రావు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై దీకొండ రమేష్ మండలంలోని పలు గ్రామాలలో నిఘా నేత్రాలు అమర్చడమే కాకుండా కొన్ని ముఖ్యమైన కేసులను సేధించి కమ్యూనిటీ మీటింగ్ ల ద్వారా ప్రజలకు యువత పక్కదారి పట్టి చెడు అలవాట్లు డ్రగ్స్ , దొంగతనాలకు, సైబర్ నేరగాళ్లకు మోసపోకుండా వారికి పూర్తి అవగాహన కల్పించడమే కాకుండా అతనితోపాటు పోలీసు సిబ్బందిని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు చేసిన సేవలను జిల్లా స్థాయిలో గుర్తించి 79వ స్వతంత్రం దినోత్సవం సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు అలాగే ఓదెల మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ రైతులకు అందుబాటులో ఉండి రైతుల సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడం వలన జిల్లా స్థాయిలో వారిని గుర్తించి భాస్కర్ కు ప్రశంస పత్రం అందుకున్నారు ఓదెల మండల ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై దీకొండ రమేష్ కు ఏవో బి భాస్కర్ కు మండల నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఘనంగా 79వ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండల పరిధిలోనీ ప్రతి పల్లెలో, వాడవాడల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, పోలీస్ స్టేషన్ లో సీఐ సంజీవ్ , మానకొండూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఓదెలు, మానకొండూర్ , ఊటూర్, దేవంపల్లి, గట్టుదుద్దనపల్లి, సొసైటీలో పి ఐ సి చైర్మన్లు నల్ల గోవిందరెడ్డి, ముద్దసాని ప్రదీప్ రెడ్డి,కసిరెడ్డి లత, అన బేరి రాధా కిషన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాల్లో , ప్రభుత్వ, ప్రవేట్ విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో , యువజన సంఘాలు, కుల సంఘం, భవనాల ఎదుట మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మానకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్ర చారి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నీ విద్యార్థులు దేశ స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో పలు విధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి, పలు శాఖల అధికారు లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కరీంనగర్ క్లబ్ లోనూ జెండా ఎగురవేశారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థికి నగదు ప్రోత్సాహం

చొప్పదండి ప్రభాత వార్త,



ప్రభుత్వ జూనియర్ కళాశాల చొప్పదండి ఎంపీసీ చదివి కరీంనగర్ జిల్లాలో మొదటి స్థానం సాధించిన టి విష్ణువర్ధన్ కు ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కరీంనగర్ జిల్లా పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ ప్రభుత్వ ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలసత్పతి చేతుల మీదుగా పదివేల రూపాయలు చెక్కు అందుకోవడం జరిగింది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసి గ్రూప్ నందు 979 మార్కులు సాధించి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి స్థానంలో నిలిచినందుకుగాను ఈ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శరత్చంద్ర ఉపన్యాసకులు ఐలయ్య తదితరులు ప్రత్యేకంగా విద్యార్థిని అభినందించారు

## మల్యాల లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మల్యాల మండలంలో ఘనంగా జరిగాయి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో స్వాతి, బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనిగరపు తిరుపతి, బిజెపి కార్యాలయం వద్ద అధ్యక్షులు మల్లేశం, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం కార్యాలయం వద్ద ఈవో శ్రీకాంత్ రావు, మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈవో శ్రీకాంత్, త్రివర్ణ పతాకాలను ఎగరవేశారు, అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ లో చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, రెవెన్యూ కారణ వద్ద తహ సిల్దార్ వసంత, మల్యాల పోతారం నూక పల్లి సింగిల్ విండో కార్యాలయాల వద్ద చైర్మన్లు రామలింగారెడ్డి, సాగర రావు ,మధుసూదన్ రావు జాతీయ జెండాలను ఎగురవేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు మ్యాక లక్ష్మణ్,మల్యాల ఈశ్వర్, నక్క అనిల్, ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షులు జవాజి శంకర్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఇమామ్, పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ గా అడిదెల మోహన్ రెడ్డి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ గా విధులు నిర్వహిస్తున్న అడిదెల మోహన్ రెడ్డి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కరీంనగర్ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ గా అవార్డు ప్రశంసా పత్రంను అందుకున్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సమయపాలన, మంచి క్రమశిక్షణతో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై జమ్మికుంట మండల గ్రామీణ, పట్టణ ప్రజలకు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారు చైతన్య వంతులు కావడానికి అందించిన విశిష్ట సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అవార్డు ప్రశంసా పత్రంను ప్రధానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు రావడం పట్ల డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సన జావేరియా, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది మోహన్ రెడ్డిని అభినందించారు.

## ఘనంగా వొడితెల ప్రణవ్ జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు 37 వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్, నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొంటూ నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉండి తనదైన శైలిలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తనపై నమ్మకం ఉంచిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల మధ్యలో ఉంటూ పార్టీ బలోపేతానికి చేస్తున్నారని అహర్నిశలు కృషి చేస్తూ, ఆయురారోగ్యాలతో ఉండి, రాబోయే కాలములో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వోరెం శ్రీనివాస్, కుర్మిండ్ల తిరుపతి, మ్యాక వీరయ్య, పంజాల సతీష్, ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బండారి లక్ష్మణ్, మోటం శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలం లోని 26 గ్రామాల్లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మెరుగు శ్రీధర్, విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి ఎస్. శోభారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆవుల తిరుపతి, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యురాలు వరుణ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కేరళ హైస్కూల్ లో కరెస్పాండెంట్ మనోజ్, గ్రామ పంచాయతీ లలో పంచాయితీ కార్యదర్శులు, మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బత్తిని నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పైడిమల్ల శ్రీనివాస్, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు, కుల సంఘాల సంఘం ఆధ్వర్యాలలో ఆయా సంఘాల అధ్యక్షులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపిఓ సురేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, కాంగ్రెస్, బిజెపి నేతలు కర్ర భగవాన్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, నర్సింహా రాజు, ఉడుత కుమార్, భాస్కర్, వివిధ పార్టీల నేతలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతచారి జయంతి సందర్భంగా విద్యార్థులకు బహుమతుల పంపిణి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర కోశాధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు బహుమతులు, నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు జమ్మికుంట 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు ఎన్. సదానందం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి 39వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర కోశాధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పాఠశాల ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మహిళ రైతు మృతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి (44) మహిళా రైతు మొక్కజొన్న పంటకు కావు నిమిత్తం వెళ్లి శుక్రవారం ఉదయం కాల్వ ఒడ్డు నుండి నడుస్తూ వస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న బావిలో పడి నీటమునికి ఈత రాక ఊపిరాడక మృతి చెందినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, మృతురాలి భర్త సంత ఆనంత రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు,

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఏఈ సుప్రియ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలో గృహ నిర్మాణ శాఖ లో ఏఈ గా విధులు నిర్వహిస్తున్న సుప్రియ ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక అయ్యారు ఈ మేరకు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అత్యున్నత చొరవచూపి లబ్ధిదారులతో ఇండ్ల నిర్మాణం సత్వరం అయ్యేలా ప్రత్యేక చర్యలు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చేశారు ఈ నేపథ్యంలో ప్రభుత్వం సుప్రియను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు ప్రశంస పత్రాన్ని అందించడంతోపాటు జ్ఞాపికను బహుకరించి మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ అలం ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాత వార్త,** టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు కేకును కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ పట్టణ శాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ నలుమాచు జ్యోతి రామకృష్ణ కొండగట్టు ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి పలువురు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ..కరీంనగర్ లోని ప్రీతి వెల్నెస్ క్లబ్లో....చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు కరీంనగర్లోని ప్రీతి వెల్నెస్ క్లబ్లో సభ్యులు అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు వెల్నెస్ సెంటర్ ని వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రీతి వెల్నెస్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు



# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

-రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్
-1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 02 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమా
-మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 155 కోట్ల 80 లక్షలు ఆదా
-అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు
-పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారీ
-పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహిళలపై భారం పడకుండా గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీపై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంద ని, పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేసి సంబంధిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని అన్నారు. 70 ఏళ్ళుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారీ చేశామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ, 10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్‌ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. కూనారం ఆర్‌ఓబిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్, ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ.అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు, డిసిపి కరుణాకర్, ఆర్డీఓ బి.గంగయ్య, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామగుండం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రామగుండం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే పాల్గొని ఈ సందర్భంగా జన్మదిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామితోపాటు పలువురు నాయకులున్నారు.

## భారత సైనికులకు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా భారత సైనికులు చొప్పరి సంతోష్, పెంద్యాల భాస్కర్, ధన్‌రాజ్ పిల్లెలను ఘనంగా సన్మానించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనికుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల కుమార్ గౌడ్, బాదె క్రాంతి కుమార్, పొట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, జంజర్ల శ్రీనివాస్, అంకం కుమార్, దూడపాక కుమార్, ఐలవేని అనిల్ కుమార్, దాసరి కొటేశ్, ముత్యాల బాలయ్య, దావా రాజిరెడ్డి, పసుపుల సురేష్, ముదాం సత్తయ్య, నాడెం నర్సయ్య పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## బేయర్ కంపెనీ వారి నూతన ఉత్పాదన బికోటా

మోగి పురుగు, రాగి గొట్టం నివారిణి

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండల పరిధిలోని గంగిపల్లి గ్రామ సొసైటీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం బేయర్ కంపెనీ వారి నూతన ఉత్పాదన బికోటా పురుగుల మందు గంగిపల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీఎం రాజీ రెడ్డి, బేయర్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బికోటా అనే మందు వరి పొలంలో నాటు వేసిన 1518 రోజుల నుండి వాడుకోవాలని ఈ మందు వలన వరి పొలంలో వచ్చే మోగి పురుగు, ఉల్లికోడు(రాగి గొట్టం) ఇతర పురుగుల నుండి పంటను కాపాడుతుందని, వరి పొలంలో అధిక పిలకలు వచ్చి వరిపొలం వేపుగా ఆ పచ్చగా పెరిగి రైతులకు అధిక దిగుబడిని ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ రాజరాజేశ్వర ఫర్టిలైజర్ కరీంనగర్ సుమన్, సూపర్వైజర్ సంపత్ ఫీల్డ్ ఆఫీసర్లు బాబు, కొల్లూరి శ్రీకాంత్, సంతోష్, సంజీవ్, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని మాతకు అలంకరణ ప్రత్యేక పూజలు

ఓదెల, ప్రభాతవార్త:



శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో శ్రీ భవాని సమేత మహాలింగేశ్వర స్వామి ఆలయం లో మహిళ భక్తులు భక్తిశ్రద్దలతో శ్రీ భవాని మాతకు శాకంబరిదేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసినారు ఈ కార్యక్రమంనకు సుమా రు 100 మహిళలు, తాడూరి భాను ప్రకాష్ రావు వారి సతీమణి శ్రీదేవి హైదరాబాదు నుండి వచ్చి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బిజెపి ఆధ్వర్యంలో గోదావరిఖని లక్ష్మీనగర్, ప్రధాన చౌరస్తాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడానికి పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను మనం మరువకూడదు అన్నారు. వారి త్యాగాల పట్ల కృతజ్ఞతగా ప్రతి ఒక్క భారతీయుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు ఎంతగానో అవసరం అని అన్నారు. లక్ష్మీనగర్ మండల బిజెపి అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెరుగు హన్మంతు గౌడ్, బల్మూరి అమరేందర్ రావు, క్యాతం వెంకట రమణ, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, నాయకులు మచ్చ విశ్వాస్, అందె రాజకుమార్ చారి, జక్కని బాలు, జక్కుల నరహరి, అభి గౌడ్, మెరుగువరీనివాస్, బీయాల మహేందర్, బండారి శ్యాం పటేల్, జక్కుల ప్రవీణ్, పెంద్యం సత్యనారాయణ, హర్ష, నరేష్, నాగరాజు, భాస్కర్, పవన్, బుంగ మహేష్, పద్మ తదితరులున్నారు.

# ఊరురా ముద్దాడిన మువ్వన్నెల జెండా..

### హుజురాబాద్ డివిజన్‌లో..
### ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, కమలాపూర్, శంకరపట్నం మండలాలలో ఊరురా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ కేంద్రాలలో మువ్వన్నెల జెండాను ప్రజలు ఘనంగా ముద్దాడారు. ఎక్కడ చూసిన జాతీయ పతకాల పల్లెల్లో, పట్టణాలలో జాతీయ పతకాల రెపరెపలు వీధి, వీధిన దర్శనమిచ్చాయి. హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, జాతీయ పతకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేసారు. హుజురాబాద్ ఆర్డివో కార్యాలయంలో ఆర్డివో రమేష్‌బాబు, హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్య, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మహ్మద్ అయాజ్, ఎసిపి కార్యాలయంలో వి మాధవి, హుజురాబాద్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్‌కుమార్, మేజిస్ట్రేట్ ఈశ్వర్‌నాథ్, తహసిల్దార్ కార్యాలయంలో కనుకయ్య, పట్టణ సర్కిల్ కార్యాలయంలో సిఐ కర్ణాకర్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఎంవిఐ కంచె వేణు, హుజురాబాద్ ఆర్టీసీ డిపోలు డిఎం వి రవీంద్రానాథ్, ఎమ్మార్వో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ కార్యా లయంలో ఎడిఎ సునీత, జమ్మికుంట ఎమ్మార్వో కార్యాలయంలో హేమలత, జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటరమణరెడ్డి, సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సిఐ రామకృష్ణగౌడ్, జమ్మికుంట ఎక్సైజ్ సిఐ మాధవిలత, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ పొనగంటి సంపత్, హుజురాబాద్ నియోజక వర్గంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ పతకాలను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆర్డివో



రమేష్‌బాబు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ప్రతిభ వల్ల దేశానికి స్వాతంత్ర్యం సిద్ది ంచిందని, వారి ఆశయాల సాధనకు మనమంత ముందుకు కట్టుబడి నడవాలని, వారి ఆశయాలను మనం సాధించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఆర్డివో రమేష్‌బాబు అన్నారు. మున్సిపల్ కమీషనర్‌లు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఈరోజు భారత దేశం మొదటి వరుసలో నిలిచిందని, అది భారత దేశ ప్రజల సమిష్టి కృషి అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం ఇతర ప్రపంచ దేశాలకు స్ఫూర్తినిచ్చిందని, రానున్న రోజుల్లో ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక దిక్సూచిగా నిలుస్తుందని వారు కొనియాడారు. మున్సిపాలిటీల మున్సిపల్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు...

జమ్మికుంట పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఎగురవేసి, సెల్యూట్ చేసారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానాబావులు వారి ప్రాణాలను త్యాగం చేసి, మనకు స్వేచ్ఛ వాయువు అందించారని ఆ మహనీయుల ఆశయాలను కడదాక తీసుకెళ్లాలని రాజు పిలుపునిచ్చారు. భారతదేశం ఈరోజు ప్రపంచ దేశాలకు ఒక దిక్సూచిగా నిలిచిందని, భారతీయ సంస్కృతి, సాంప్ర దాయాలను పాశ్చాత్య దేశాలు అను సరిస్తున్నాయని భారతమాత కోసం మనమంత మరింత శ్రమించి, దేశంలో రైతాంగాన్ని, బాడర్‌లో పనిచేసే రక్షణ బలగాలను కాపాడు కోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జై జవాన్, జై కిసాన్ ఎప్పుడు మనగుండెల్లో ఉండాలన్నారు. జెండా వందనం





అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, దొంతుల రాజ్‌కుమార్, రాజేష్‌ఠాకూర్, అప్పం మధు, మోతే స్వామి, బచ్చు శివశంకర్, స్వరూప, నిరూపరాణిలతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో ఉద్యోగులకు సేవా పథకాలు..

హుజురాబాద్ మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆర్ భూపాల్‌రెడ్డికి, జమ్మికుంట మున్సిపాలిటీలో సానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న బోళ్ల సదానందంకు, హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కుడికాల సురేష్‌బాబుకు ఉత్తమ ఉద్యోగి సేవా పథకం రాగా, శుక్రవారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సమక్షంలో మంత్రి చేతుల మీదుగా భూపాల్‌రెడ్డి, సదానందం, సురేష్‌బాబులకు ప్రశంస పత్రాలను అందుకున్నారు. వీరికి సేవా పథకం రావడం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థల అధిపతులు అభినందనలు తెలిపారు.

హుజూరాబాద్ వార్త



## కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు..
## ప్రభుత్వం తులం బంగారం ఇవ్వాలి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులతో పాటు పేదింటి ఆడపడుచులకు తులం బంగారం తక్షణమే ఇవ్వాలని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి



ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా 63మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 20మాసాలు గడిచిపోయిందని, ఏ పేదింటి ఆడపడుచుకు ఇసుమెత్తైన బంగారం ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలకు ఇచ్చిన హామీలతోనే నమ్మి ఓట్లేసారని, ప్రజల నమ్మకాలను ఒమ్ముచేస్తే.. చరిత్ర క్షమించదని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద కుటుంబాలలో ఆడపడుచుల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపి, వారికి ఆసరాగా నిలిచిందన్నారు. ఎన్నికల హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికి ఈరోజు వరకు తులం బంగారం ఇవ్వకుండా ప్రభుత్వం దాటవేస్తుందన్నారు. ఎప్పటి నుండి తులం బంగారం అమలు చేస్తారో.. రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక, జమ్మికుంట మండలాల లబ్దిదారులకు 15లక్షల 91వేల 500రూపాయల విలువ గల చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, వీణవంక మండల సింగిల్‌విండో అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ తిరుపతి రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, పోడేటి రామస్వామిలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారుమ్రోగిన మురుగన్ మిల్లు

### భక్త పారవశ్యంలో మునిగిన అయ్యప్ప స్వాములు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** అసలే శ్రావణ మాసం.. శుభ శుక్రవారం కావడం అందులో భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ పర్వాదినాన ఓనం పూజలకు గాను జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నెల రోజుల క్రితమే వందమందికి పైగా అయ్యప్ప స్వాములు దీక్షలు స్వీకరించారు. ఒకే కుటుంబం నుండి నలుగురు అన్నదమ్ములు కన్నె స్వాములుగా దీక్షలు స్వీకరించి, శుక్రవారం పట్టణంలోని మురుగన్ కాటన్ మిల్ ఇండస్ట్రీస్‌లో అత్యంత భక్తిశ్రద్దలతో ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవంత వేదికపై ఆ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి మంటపాలను వేసి, ముగ్గురు అన్నదమ్ములు గణపతి, మురుగన్, అయ్యప్పలను వేదికలపై ఆసీనులను చేసి, జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాస్‌శర్మ, ప్రేమ్‌శర్మ, మండలేముల కపర్ది శర్మ, మండలేముల దుర్గ శర్మల ఆధ్వర్యంలో మధ్యాహ్నం 4గంటల పాటు అయ్యప్ప స్వామి మహాదివ్య పడిపూజ అంగరంగ వైభవంగా కేరళ సాంప్రదాయం ప్రకారంగా వైభవంగా జరిగింది. నిర్వాహకులు బచ్చు వీరలింగం, బచ్చు భాస్కర్, బచ్చు తిరుపతిల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ఏర్పాట్లు చేసారు. మాలలు ధరించిన 150మంది అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములతో పాటు పట్టణానికి చెందిన ప్రముఖులు వెయ్యి మందికిపైగా అయ్యప్ప భక్తులు పూజలలో పాల్గొనగా, ప్రధాన అర్చకులు శ్రీనివాస్‌శర్మ, ముష్కె వీరరాజు గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు దేదివ్యమానంగా నిర్వహించారు. వరంగల్ నుండి ప్రత్యేకంగా వచ్చిన ఇనుగుర్తి మధు కళాబృందంచే అయ్యప్ప గీతాలు పట్టణంలో మారుమ్రోగాయి. ఒకే కుటుంబంలో నలుగురు కన్నె స్వాములు మాలలు ధరించి, పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ ఓనం పూజ కాలంలో మొట్టమొదటి పడిపూజ కావడంతో మహిళలు శ్రావణ శుక్రవార పర్వదినం కావడంతో ఆశేశంగా తరలివచ్చారు. అయ్యప్ప స్వామికి పడి ముట్టించిన సమయంలో ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణు ఘోషతో మురుగన్ మిల్లు మారుమ్రోగిపోయింది. పడిపూజ సమయంలో వేలాది మంది భక్తులు స్వామి వార్లను దర్శించుకుని తన్మాయత్వంతో భక్తిలో మునిగిపోయారు. అనంతరం పడిపూజకు వచ్చిన స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. మహ అన్నదాన (భిక్ష) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన ప్రముఖులు జిల్లా కెడిసిసి వైస్‌చైర్మన్ పింగిలి రమేష్, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, అయ్యప్ప గురు స్వాములు మామిడాల మనోహర్ గురుస్వామి, కంకణాల సురేందర్‌రెడ్డి గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, బత్తుల సాంబయ్య గురుస్వామి, బొంగోని సదానందం గురుస్వామి, మధు గురుస్వామి, ప్రముఖ వ్యాపారులు ముక్క శివకుమార్, ముక్క నారాయణ, గర్రెపెల్లి రాజమౌళి, శివనాథుని కిషన్, అయిత మహేష్, యాద సతీష్, ఆకినపల్లి మురళి, కుందారపు దామోదర్, కుందారపు సుధాకర్, కుందారపు భాస్కర్‌తో పాటు వందలాది మంది మాలలు ధరించిన స్వాములు, భక్తులు పాల్గొన్నారు.







## సామాజిక సేవలో ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడంలో జమ్మికుంట మండలం మడిపల్లి ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ముందుంటుందని మాట్ల రాకేష్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ నాయకులను స్మరించుకుంటూ ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 17 మంది సభ్యులు రక్తదానం చేయడం జరిగింది. అనంతరం ఐకాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం ఇవ్వడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ముందు ముందు అనేక సామాజిక కార్యక్రమాలు ఎన్నో ఏర్పాటు చేపడతామని అన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

చందుర్తి,ఆగస్టు 15: ప్రభాతవార్త:



79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చందుర్తి మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి, స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధ,తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ సిహెచ్ .శ్రీనివాస్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో అనూష, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రమేష్ , సింగిల్ విండో కార్యాలయంలో ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, బిజెపి జెండా వద్ద పార్టీ మండల అధ్యక్షులు మొకి లే విజేందర్, టిఆర్ఎస్ జెండా వద్ద పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా డైరెక్టర్ పిట్టల బాబు, గ్రంథాలయంలో ఇన్చార్జ్ శ్రీను జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

చందుర్తి ఆగస్టు 15 ప్రభాతవార్త:



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, విద్యార్థులు దేశభక్తిని చాటే గేయాలతో నృత్యాలు చేశారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి ఉపాధ్యాయులు రామచంద్రం, భూపతి, కమలాకర్, మహేష్, శ్రీధర్,, శైలజ, పద్మ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ రావు గ్రామ నాయకులు న్యాత దాసు, ఏనుగుల లచ్చిరెడ్డి మల్యాల గంగ నర్సయ్య, కొండ లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజన్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంపై ఈఓ రాధాబాయి జెండా ఎగుర వేశారు. సంస్కృతి కళాశాలలో ఈఓ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఆలయ ఉద్యోగులు, ఎస్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన మహాలక్ష్మి ఆలయంలో శ్రావణ మాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మహిళలు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. మహిళలు తులసి చెట్టుకు పూజలు చేసి అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్నారు. ఆలయంలో అర్చకులు హోమం నిర్వహించి, సామూహిక కుంకుమార్చనలు జరిపారు. రాజరాజేశ్వరి దేవికి చతుషష్టి శాడోప చార పూజలు, మహాలక్ష్మి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు చేశారు.

## రాజన్నను దర్శించిన దసరా సినిమా డైరెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి క్షేత్రాన్ని దసరా సినిమా డైరెక్టర్ ఓదెల శ్రీకాంత్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేద పండితులు వారిని ఆశీర్వదించి వారికి ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ శేష వస్త్రం కప్పి ప్రసాదం అందజేశారు. అనంతరం డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ హీరో నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్నానని, అది పూర్తి కాగానే చిరంజీవితో సినిమా ఉందన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సంవత్సరానికి రెండు సార్లు దర్శించుకుంటాననని, స్వామివారి ఆలయం అభివృద్ధి బాగా జరిగిందని, స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

– స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తుల ఆలయంలో రద్దీ నెలకొంది. శ్రావణ మాసం నాల్గవ శుక్రవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీతో అభిషేకాలు రద్దు చేసి, లఘు దర్శనం ద్వారా భక్తులకు దర్శనాలను కల్పించారు. దాదాపు 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## వేములవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ (టియుడబ్ల్యూజె హెచ్ 143) ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రఫీ మాట్లాడారు. ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవమని కొనియాడారు. దేశం కోసం పోరాడిన మహనీయులను, వారి త్యాగాలను గుర్తు చేస్తూ మహాత్మ గాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్, భగత్‌సింగ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్, టెంజు ప్రధాన కార్యదర్శి అజీం, జితేందర్ రావు, సీనియర్ పాత్రికేయులు రసూల్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, కొత్వాల శ్రీనివాస్, నేరెళ్ల కమలాకర్, చింతలతాడెం దేవరాజు, దబ్బెట ప్రవీణ్, షేక్ రియాజ్, విష్ణు, సాయి, శ్రీకాంత్, జింక శ్రీధర్, కొడెం గంగాధర్, జబ్బార్, పంపరి నాగరాజు, బండి హరీష్, అజార్, ప్రసాద్, నయిమోద్దీన్, సంతోష్, ఇమ్రాన్, శ్రీధర్ తదితరులున్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కోనరావుపేట-ప్రభాతవార్త:

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వరలక్ష్మి , ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మురళి నాయక్. సెస్ కార్యాలయంలో సేస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య, తోపాటు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో పార్టీ కార్యాలయంలో గ్రామ పంచాయతీల్లో ఆయా సంఘాల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగరేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు



# వేములవాడ వార్త

## మురిసిన మువ్వన్నెల జెండా

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ పుష్పలజాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజాప్రతినిధులకు, చిన్నారులకు, నాయకులకు, సిబ్బందికు స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ యార్డులో చెర్మన్ చెలుకతిరుపతి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ శ్రీనివాస్, రుద్రంగి గ్రామ పంచాయితీ ఎదుట స్పెషల్ ఆఫీసర్ నటరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు,సిబ్బందిలకు స్వీట్లు పంపిణీ చేశారు. అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ముఖ్య కూడల్లో నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌కు అధికారుల గుర్తింపు


వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ గ్రామీణ రక్షక భట కార్యాలయంలో కానిస్టేబుల్ గా సేవలందిస్తున్న దొడ్ల లహరిప్రియ శుక్రవారం ప్రశంసా పత్రం అందు కున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రములో జరిగిన కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే చేతుల మీదుగా శుక్రవారం లహరిప్రియ ప్రశంసా పత్రం అందుకుంది.అంకిత భావం,నిబద్ధత,విధుల పట్ల భాధ్యతగా పని చేస్తున్నందుకు గాను అధికారులతో గుర్తింపు లభించింది.ప్రశంసా పత్రం అందుకోవడముతో సంతోషముతో పాటు భాధ్యత పెరిగిందని మహిళా కానిస్టేబుల్ పేర్కొంది.

## ఉత్తమ సేవా పథకం అందుకున్న అగ్రహారం ఈవో శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జోడు ఆంజనేయస్వామి ఆలయ ఈవో నాగారం శ్రీనివాస్ ఉత్తమ సేవ పథకాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన నాగారం శ్రీనివాస్ కు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ సేవా పథకాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్న నాగారం శ్రీనివాస్ ను పలువురు అభినందించారు

## విద్యార్థినులకు నగదు ప్రోత్సాహక బహుమతి

రామగిరి,ప్రభాతవార్త:



ఇటీవల పదవ తరగతి పరీక్షల ఫలితాలలో రామగిరి మండలం కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు 500 పైగా మార్కులు సాధించడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారిని సౌమిత్రి తిరుమలాచారి తండ్రి సౌమిత్రి నారాయణ చార్యులు స్మారకార్థం గంట వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి ర్యాంక్ వీ.రిషిత (547)కు 5000, రెండవ ర్యాంక్ ఏం. ప్రత్యూష (546)కు 3000,మూడవ ర్యాంక్ జె.తేజస్విని(505)కు 2000 చొప్పున అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ మొదటి ర్యాంక్ వీ.రిషితకు 5000, రెండవ ర్యాంక్ ఏం ప్రత్యూషకు 5000 నగదు అందజేసినట్టు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే ప్రోత్సాహ బహుమతి అనేది వారికి ఉత్తేజాన్ని ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అనేది మీరు వీరిని చూస్తే అర్థమవుతుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని ప్రతిభను కనబరిచి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సాధించడం గర్వకారణం అని అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని రకాల వసతులు కల్పించి మంచి బోధనను అందించడం జరుగుతుందని ,ప్రజలు అపోహలు వీడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, గ్రామ మాజీ సర్పంచులు దేవరామస్వామి, బూరుగు శంకర్ గౌడ్ మరియు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్,పాఠశాల సిబ్బంది పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను స్థానిక నాయకుడు దాసరి శివ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా దాసరి శివ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుల అత్యుత్తమ బోధన కారణంగానే మండల జిల్లా స్థాయిల్లో పదవ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని దాసరి శివ పేర్కొన్నారు.కార్యక్రమంలో రంగం శోభ, శ్రీలత ,సరోజన ,రుద్రవీణ, మల్లేష్ ,బాణాల వీరాచారి ,ఇల్లందుల సంజీవ్, కాశీనాథం ,తాళ్లపల్లి రమేష్ ,బరపటి కొమురయ్య ,తిప్పని సతీష్ ,ఊదరి రవి, తాళ్లపల్లి అంజయ్యలు పాల్గొన్నారు .

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా సంఘం భవనం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సేవా సంఘం పట్టణ అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.జాతిపిత మహాత్మ గాంధీ, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నేటి మన ఈ స్వాతంత్ర సంబురం ఎందరో త్యాగ వీరుల త్యాగఫలం అని, అమరవీరుల త్యాగఫలాన్ని అనుభవిస్తూ వారి ఆత్మకు శాంతి అర్పించే నివాళి దినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, నాయకులు దుబ్బ కుమారస్వామి, మంతు బిక్షపతి, దిడ్డి లక్ష్మణామూర్తి, జల్దీ శంకర్, ఇరువంటి రవి, సంపత్, ఆడేపు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మంథని, ప్రభాతవార్త :



స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంథని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తో ప్రభాత భేరి నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకన్న, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సురేష్ బస్ డిపోలో డి ఎం శ్రావణ్ కుమార్, మాకు కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ కుడుదుల వెంకన్న, కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద అధ్యక్షులు ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ జెండా వద్ద అధ్యక్షులు శంకర్ గౌడ్, స్వర్ణ కార సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షుడు విజయ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న ఎన్పీడీసీఎల్ ఉద్యోగులు

మంథని రూరల్, ప్రభాతవార్త:




ఉత్తమ సేవలందించి విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించిన మంథని డివిజన్ పరిధిలో పలువురు విద్యుత్ ఉద్యోగులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం వరంగల్ డైరెక్టర్ మోహన్ రావు చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకున్న వారిలో మంథని,ఏఈ రాజేష్, మంథని ఈఆర్ఓ సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, లక్కేపూర్ ఏల్ఎం రజాక్, ప్రశంస పత్రం అందుకున్నారు .

## సింగరేణి ఆర్జీ 2లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ 2 జిఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించి వేడుకలకు ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. సెక్యూరిటీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్జీ 2 ఏరియాలో ఎంపికైన ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ సెక్యూరిటీ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. సేవా భవన్‌లో ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సేవా సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, అఫిషియేటింగ్ ఎస్ఓటు జిఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం సింటార్స్ విజయ్ కుమార్, మేనేజర్లు భారత్ కుమార్, రవికిరణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వంశీధర్, సంక్షేమాదికారులు సాయికృష్ణ, అజీజ్, నరేష్, ఎఐటియుసి యూనియన్ నాయకులు అన్నారావు తదితరులున్నారు.

# మంథని వార్త

## జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మంథని రూరల్ ,ప్రభాతవార్త:



మంథని మండలం బిట్టు పల్లి గ్రామానికి చెందిన చెరుకుతోట భగత్ జన్మదిన సందర్భంగా స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చెరుకుతోటభగత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్, పంచాయతీ గ్రామ కార్యదర్శి విజయ్, పోగుల మహేందర్,గువ్వల రాజమల్లు, పోగుల సాగర్,వేల్పుల శ్రీనివాస్, సీనియర్ (మేటు) తెలుసూరి రమేష్, కాసు రాజు, పోచంపల్లి ఓదెలు, పోగుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం ఎస్అండ్‌పిసి చేపట్టిన మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా ఆర్జీ 1 ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, ఏరియాలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి జీఎం వివరించారు. 9 మంది ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ భారతీయులంతా ఐక్యమత్యంగా కలిసి మెలిసి ఉండాలని, కుల, మత, జాతి బేదాలు లేకుండా భారతీయులంత ఒకటే అనే సిద్ధాంతం ముందుకు సాగాలని, త్వరలోనే దేశం కూడా అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అన్నారు. ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశ ఔన్నత్యాన్ని నలువైపుల చాటడానికె ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని, అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ సంవత్సర వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి కష్టపడి, అంకిత భావంతో, కలసి మెలసి పనిచేసి రక్షణతో ఉత్పత్తి సాధించి, దేశ ప్రగతిలో మన వంతు కర్తవ్యాన్ని చాటుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాల కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, జిఎం క్వాలిటీ భైధ్య, సిఎంఓఏఐ నాయకులు కోల మల్లేశం, ఇన్‌చార్జ్ ఎస్ఓటు జిఎం రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్, 11 గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజీఎం ఫారెస్ట్ కర్ణ, ఏరియ సెక్యురిటీ అధికారి వీరారెడ్డి, సాంబశివ రావు, జిఎల్.రాజు, ఎస్‌సి వసంత్ కుమార్, డివైపిఎం వేణు, సీనియర్ పీఓలు శ్రావణ్ కుమార్, హనుమంత్ రావు, గనుల మేనేజర్లు, ఫిట్ సెక్రటరీలు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం చిరస్మరణీయం

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

భారత దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది ఉద్యమించి తమ ప్రాణాలు కోల్పోయారని, స్వాతంత్ర సమరయోధుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అమరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,



సీఐ రాం నర్సింహారెడ్డి , ఎస్సై ఉదయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ , ప్రైవేట్ కార్యాలయాలతో పాటు కుల సంఘ భవనాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సివిల్ జడ్జ్ కోర్టులో న్యాయమూర్తి జానకి ఉదయం వేళలో జాతీయ జెండాను ఆవిష్కరించగా, తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్పర్సన్ చిలుముల లావణ్య, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం భవనంలో పిఎసిఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జాతీయ జెండాలను పట్టుకొని పలు వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో ఘనంగా జరుపుకున్నారు.తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎండి అబ్దుల్ మజీద్, ఎండీవో కార్యాలయంలో ఎంపీడీవో రాంరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ కృష్ణ సాగర్ రెడ్డి,పీహెచ్సీలో డాక్టర్ శ్రీకాంత్, ఐకేపీలో ఏపిఎం విమోచన,వెటర్నరీ లో డాక్టర్ రవీందర్,పంచాయతీ రాజ్ లో డి ఇ అశ్విన్, ఎంఇవో కార్యాలయంలో ఏం ఇ వో రాజన్న, కేజీబీవీలో పద్మ, ఎంజెపిలో సుస్మిత గ్రామపం చాయతీలో రాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి, గొల్లపల్లి, చెందోలి ఫాక్స్ లలో చైర్మన్లు రాజ్ సుమన్ రావు, గందే వెంకట మాధవరావు ,మార్కెట్ ఆఫీసు లో చైర్మన్ భీమ సంతోష్,మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ సుంకరి రవి,ఆర్ఎంపి సంఘ భవనంలో అధ్యక్షులు గూడ లక్ష్మీనారాయణ, కుల సంఘ భవనాలలో అధ్యక్షులు పద్మశాలి సంఘం లో చౌటపల్లి తిరుపతి,గౌడ సంఘం గుండ గంగాధర్, రజక సంఘం కలకోట సత్యం, ఒడ్డెర సంఘం మాగేని మహేష్,వికలాంగుల సంఘం లో తాండ్ర రాజయ్య ,జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.

## ల్యాబ్ సూపర్వైజర్‌కు ఉత్తమ సత్కారం

### జిల్లా అధికారి చేతుల మీదుగా పత్రం స్వీకరణ

వెల్గటూర్, ప్రభాతవార్త 15:



ప్రభుత్వ క్షయవ్యాధి (టిబి) క్లినిక్‌లో గత కొన్ని సంవత్సరాలనుండి ల్యాబ్ సూపర్వైజర్ గా బాధ్యతలను నిర్వహిస్తున్న, వెల్గటూరు మండల కేంద్రానికి చెందిన బొమ్మలకుంట మన్మోహన్‌కు ఉత్తమ సత్కారం లభించింది. ఈమేరకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ దానిని మోహన్ కు అందజేశారు . కాగా మోహన్ 2019 ఫిబ్రవరి 23న జగిత్యాల లో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నిషన్ గా చేరాడు. కాగాతన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తు, తోటి ఉద్యోగ స్తులతో సమన్వయంగా ఉంటు, నాణ్యమైన పనిని సాధించడంలో విశేషమైన కృషి చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఆయన సేవలను గుర్తించి ప్రశంశ పత్రాన్ని అందజేశారు. దీనితో తోటి ఉద్యోగస్తులు, మిత్రులు, వెల్గటూర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, యువకుల ఉత్సాహం సంబరం అంబరాన్ని తాకాయి.మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఏ.అనిల్ కుమార్ జెండా ఎగరవేసి, అనంతరం మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం పలువురు పేదవిద్యార్థులకు నోట్ బుక్స్ ఉచితంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అన్వేష్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు, అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యు, నరేష్ కుమార్ జెండా ఎగరవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు, అలాగే మండల టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ ఆవరణలో ఎండపల్లి మండల అధ్యక్షులు నల్లాల కుమార్ జెండాను ఎగరవేసి పాత్రికేయ మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు బొడ్డు రాజేశం, చిలుక సతీష్, గుండ గంగయ్య, రియాజ్, మల్లేష్, ఉప్పు రమేష్, బెత్తపు లక్ష్మీ రాజం పాల్గొన్నారు, అలాగే గుల్లకోట రైతు వేదిక ఆవరణలో మండల వ్యవసాయ అధికారి కే మహేష్ జెండా ఎగరవేసి మండల రైతులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు,అలాగే మండల వ్యాప్తంగా, ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు జెండాను ఎగరవేసి ఆయా గ్రామాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు, అలాగే గుల్లకోట గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సత్యం గౌడ్, జెండా ఎగరవేసి, గౌడ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు,అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో ,పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, కమ్యూనిటీ భవనాల వద్ద ,ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు,

# ధర్మపురి వార్త

## విద్యార్థులకు ఐడి కార్డ్స్ అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని గోవిందుపల్లి ఎంపీ యుపిఎస్ పాఠశాలలోని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందజేసిన విరాళాలతో విద్యార్థులకు ఐడి కార్డ్స్, బెల్ట్స్, టైలు స్వాతంత్ర దినోత్సవం రోజున ఏఈ ఎన్ సాయి కిరణ్ మరియు గ్రామస్తుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రైవేట్ పాఠశాలకు దీటుగా పోటీపడి గుణాత్మక విద్యతో పాటు, యూనిఫాం కూడా అందుకు తగ్గట్టుగా ఉంటే బాగుంటుందని వాటిని అందజేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కే స్వప్న, కారబర్ దామోదర్, ఉపాధ్యాయులు కే స్వప్న,టి సుప్రజ, వి రఘుపతి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత చారి



జయంతి సందర్భంగా గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి నాలుగున్నర కోట్ల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్,పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోలుకల రాజ గణేష్, దేవరకొండ కర్ణాకర్ మాజి అధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య ,ఎదులాపురం భాస్కర్ ,లక్ష్మణ, తాడూరి సత్యనారాయణ, శ్యాంసుందర్, సజ్జనపు జనార్దన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ బీమ సంతోష్, పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నిశాంత్ రెడ్డి ,ఉప సర్పంచ్ మారం శేఖర్ ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు కరుణాకర్ రెడ్డి,చౌటపెల్లి తిరుపతి,విశ్వబ్రాహ్మణ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో జెండాను ఆవిష్కరించిన సైనికుడు

వెల్గటూర్, ప్రభాతవార్త15:



జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండల కేంద్రంలో దువ్వాక రాకేష్ అనే సైనికుడు జాతీయ జెండాను ఆవిష్కరించి అందరి మన్నలను పొందాడు. కాగా రాకేష్ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో గల పూంచ్ జిల్లాలో సైనికుడిగా విధులను నిర్వహిస్తున్నాడు. వెల్గటూర్ కు చెందిన రాకేష్ సెలవు పై గ్రామానికి వచ్చినప్పటికీ, 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇక్కడే జాతీయ జెండాను ఆవిష్కరించి మరొకసారి దేశ భక్తిని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపతి జనార్ధన్, నాయకులు గుమ్ముల సతీష్, మల్లేష్, ధర్మాజీ గంగారం బండారి శంకరయ్య, కిరణ్, అశోక్, వెంకటగిరి, ద్యావనపెల్లి అశోక్, బండమీది రమేష్, కందెం సాయి, ధర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన

- ఇందిరా మహిళ శక్తి చీరలతో నేతన్నలకు చేతినిండా పని
- రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు 213 కోట్ల నిధులు
- జిల్లాలో కొత్తగా 14 వేలకుపైగా రేషన్ కార్డుల పంపిణీ
- 3 కోట్ల 10 లక్షలతో రగుడు జంక్షన్ అభివృద్ధి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సిరిసిల్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 15, ప్రభాతవార్త ః



పారదర్శకత, జవాబుదారి తనంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుపరిపాలన రధాన్ని పరుగులు పెట్టిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తిలో బాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆద్వర్యంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు జిల్లాలోని గ్రామ సంఘాల ద్వారా 23 పర్టిలైజర్ షాపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు పెట్రోల్ పంపు స్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సొంత ఇండ్లు ఉండాలనేది ప్రతి సామాన్యుడి కలని జిల్లాలోని 12 వేల 623 ఇండ్లు మంజూరు కాగా మద్యమానేరు ముంపు గ్రామాలకు ప్రజలకు అదనంగా ఇండ్లు మంజూరు చేసిందన్నారు. వివిద దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం 27 కోట్లకు పైగా నేరుగా జమ చేసిందని ఆది శ్రీనివాస్ చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కోనరావుపేట మండలం కొలనూరు పరిదిలో గొల్లపల్లెలో ఇటీవల ప్రారంబించుకోవడం జరిగిందన్నారు. రాజన్న భక్తులకు వేగంగా, సులువుగా దర్శనం, వసతి కల్పించేందుకు భారీగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి, ఆలయ విస్తరణ పనులకు 213 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఇందులో బాగంగా పనులు వేగంగా జరుగుతున్నాయని



తెలిపారు. తిప్పాపూర్ నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు ప్రధాన రహదారి విస్తరణకు ప్రభుత్వం 47 కోట్లను మంజూరు చేయగా జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో విస్తరణ పనులు నడుస్తున్నాయన్నారు. మూలవాడు బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుందని విప్ పెర్కొన్నారు. సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఏడాదికి రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో జిఆల్లలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంద కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాది దొరుకుతుందని ఆయన తెలిపారు. టెక్స్‌టైల్ పార్కులోని రాపియర్ మరమగ్గాలకు కూడ 52 లక్షల మీటర్ల ఆర్డర్లు ఇవ్వడం జరిగిందన్నారు. నేత కార్మికుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మార్చి 2024 నుంచి ఆగస్టు 2025 వరకు మొత్తం 16 లక్షల 51 వేల జీరో కరంట్ బిల్లులు జారీ చేసి 63 కోట్ల 30 లక్షల రూపాయల లబ్ది చేకూర్చామని తెలిపారు. జిల్లాలో కొత్తగా 14 వేల 75 రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని ఆహర భద్రత పథకం కింద లక్ష 77 వేల 851 కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేశామని తెలిపారు. వేములవాడ పట్టణంలోని అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి 4 కోట్ల 20 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. పట్టణంలో వరద నీరు ముంచెత్తకుండ మూడు కోట్ల నిధులతో పైప్‌లైన్ నిర్మించడం జరుగుతుందని సామాగ్రి విక్రయించే వీధి వ్యాపారుల కోసం 56 లక్షలతో షెడ్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రగుడు జంక్షన్ వద్ద 3 కోట్ల 10 లక్షలతో అభివృద్ది పనులు జరుగుతున్నాయని 50 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. 2 కోట్ల 50 లక్షలతో సిరిసిల్ల పాతబస్టాండ్‌లోని సంజీవయ్య కమాన్ అభివృద్ది కి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మదక ద్రవ్యాల ప్రమాద రహిత జిల్లాగా మార్యేందుకు తీసుకుంటున్న చర్యల పట్ల అభినందనీయమన్నారు. జిల్లాలోని వివిద శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ది కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో పెద్దపల్లి అభివృద్ధి పథంలో నడిపిస్తాం

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త



అన్ని రంగాల్లో పెద్దపల్లి అభివృద్ధి పథంలో నడిపిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలో కునారం రోడ్, కమాన్ రోడ్డు వద్ద టియుఎఫ్ఐడిసి నిధులు 44 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్స్, ఎల్ఈడి స్ట్రిప్ లైట్స్ ని ఎమ్మెల్యే చింతకుంట రమణారావు, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి పట్టణన్ని అభివృద్ధి చెయ్యడమే లక్ష ్యంగా పనిచేయడం జరుగుతుందని, అందుకు నిదర్శనం ఇటీవల చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జండా చౌరస్తా వరకు, పెద్దమజీద్ నుండి అమర్ నగర్ వరకు,దేవిడి కోట నుండి చాకలి ఐలమ్మ వరకు బీటీ రోడ్లను వెయ్యడం జరిగిందని, అలాగే చీకురాయి రోడ్,పెద్దమ్మ నగర్,చందపల్లి వైపు డివైడర్లను ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని, వాటికి కూడ త్వరలోనే దసరా వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. జెండా చౌరస్తా కూడలి కూడ 50 లక్షల రూపాయలతో అద్భుతంగా హైలాండ్ లాగ త్వరలోనే అభివృద్ధి చేయడం6 జరుగుతుందని, త్వరలోనే జండా చౌరస్తా నుండి మజీద్ వరకు వ్యాపారస్తులతో మాట్లాడి వారి అభిప్రాయం ఆలోచన మేరకు ఒక కోటి ఐబై లక్షల రూపాయలతో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయబోతున్నమని పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పరిసరాల్లో ఇండోర్ గేమ్స్ కొరకు కూడ ఆలోచన చెయ్యడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి పట్టణంలోని కూరగాయల



మార్కెట్ అభివృద్ధి పనులకు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన చేసినప్పటికీ వర్షాకాలం దృష్ట్యా పనులు మొదలు కాలేదని, వర్షాకాలం అయిపోగానే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి బస్ డిపో నిర్మాణం కూడ టెండర్ పూర్తి చేసుకోవడం ప్రభుత్వ ఆస్పత్రి ఫీల్లర్లు పూర్తి కావచయని, పెద్దపల్లి పట్టణంలో కులాల వారిగా స్మశానవాటికలు ఉన్నప్పటికీ అందరికీ ఉపయోగపడేలా స్మశాన వాటిక లేకపోవడంతో కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే అన్ని కులాలకు ఉపయోగపడేలా ఐదు కోట్ల రూపాయలతో మోడ్రన్ హిందు స్మశాన వాటిక త్వరలో అందుబాటులో తీసుకొస్తామని, గడిచిన 18 నెలల కాలంలో 35 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటున్న మున్సిపల్ కమిషనర్ కి, మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఏఈ సతీష్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు, నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రెండు
# గ్రామాల మధ్య బ్రిడ్జి మార్గం

-బ్రిడ్జి ముందర తొలగిన మట్టి.. అద మరిస్తే అనంతలోకాలకే..

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో కండ్లపెల్లి తుంగూర్ గ్రామాల మధ్యలో రాకపోకలకు నిత్యం ఉపయోగించే బ్రిడ్జి మార్గం ముందరలో మట్టి కుంగుతూ ప్రమాదకరంగా మారిపోయిందని ప్రజలు ఆ బ్రిడ్జి మార్గంలో వెళ్లేవారు అదమరిస్తే ఇక అనంత లోకాలకు వెళ్లవలసిందే అని తెలిపారు. రెండు గ్రామాల మధ్య బ్రిడ్జి కుండ ప్రవహించే వాగు (పెద్దవాగు) ప్రవహిస్తుంది. ఆ వాగు పైనుంచి పోవడానికి గతంలో బ్రిడ్జ్ కట్టారు ఆ బ్రిడ్జ్ పక్కన నుండి గతంలో మూడు సంవత్సరాల క్రితం వరదలు రాగా వరద ప్రవాహంలో మట్టి కొట్టుకపోయింది. తాత్కాలికంగా రాకపోకల కోసం ఆ మట్టి పోయించారు. నిత్యం రెండు గ్రామాలు, మరియు బీర్పూర్ నుండి కట్కాపూర్ వరకు వెళ్లడానికి ఇదే మార్గం గుండా వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. గతంలోనూ బ్రిడ్జికి సంబంధించి మరమ్మత్తులు చేయాలని ఎంతో మంది అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేరని ప్రజలు తెలుపుతున్నారు. ప్రస్తుతం బ్రిడ్జి మార్గం ప్రమాదకరంగా మారిందని మళ్లీ ముందర పోసిన మట్టి తొలగిపోవడం వలన రాత్రివేళలో ప్రయాణించే వాహనదారులు అదేమరిస్తే లోతైన గుంతలో పడిపోవాల్సిందే అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నట్టు తెలుపుతున్నారు. ఈ రోడ్డు మార్గం గురించి గ్రామస్తులు ప్రజలు రెండు గ్రామాల పంచాయతీ అధికారులకు మాజీ ప్రజాప్రతినిధుల దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లమని తెలిపారు. ఈ విషయం తెలియగానే తుంగూరు కార్యదర్శి మల్లికార్జున్ వంతెన వద్ద తొలుతున్న మట్టి ప్రదేశాన్ని పరిశీలించి ప్రమాదకర సూచన గా తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. బ్రిడ్జి పరిస్థితి గురించి పై అధికారులకు తెలియజేస్తున్నట్టు తెలిపారు. ప్రమాదకరంగా మారిన బ్రిడ్జి పరిస్థితిని గురించి ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, దృష్టి దాల్చి బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి మరమ్మత్తులు జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రమాదకరంగా మారుతున్న బ్రిడ్జి పరిస్థితి పై అధికారులు దృష్టి దాల్చి ఎటువంటి ప్రమాదం జరగకముందే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి బ్రిడ్జికి పూర్తి మరమ్మత్తులు పూర్తి అయ్యేలా చూడాలని ప్రజలు కోరుచున్నారు.

# జాతీయ గీతం ఆలపించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్ , ప్రభాతవార్త:



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ బధిర విద్యార్థులతో కలిసి ఇండియన్ సైన్ లాంగ్వేజీలో జాతీయ గీతాన్ని ఆలపించారు.దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు కరీంనగర్ జిల్లాలోని అధికారులకు ఇండియన్ సైన్ లాంగ్వేజీ బేసిక్స్ పై కలెక్టర్ పమేలా సత్పతి శిక్షణ ఇప్పించారు. ఏడు రోజులపాటు ఇచ్చిన ఈ శిక్షణ లో అధికారులు సైన్ లాంగ్వేజిలో బేసిక్స్ నేర్చుకున్నారు. తద్వారా బధిరుల విన్నపాలు సులభంగా అర్థం చేసుకొని వారి సమస్య పరిష్కరించాలన్నది ఈ శిక్షణ ఉద్దేశం. ఇందులో భాగంగా కరీంనగర్లో నిర్వహించిన స్వాతంత్ర దినో త్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు, బధిరులు ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి సైన్ లాంగ్వేజి లో జాతీయగీతం ఆలపించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండల కేంద్రం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక అధికారులు ఆయా కార్యాలయ లో , స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేశారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రదేశాలలో వేడుకలు నిర్వహించారు. గ్రామాల లో వివిధ ప్రదేశాలలో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర ప్రదేశాలలో జెండా వందనం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు అందరూ కలిసి స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వాహిదోద్దిన్ ఎంపీడీఓ గంగాధర్, ఎస్సై గీత, ఎంఈవో కిషోర్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహనీయుల యాదిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్యాంప్రసాద్, గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీవో స్వరూప, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సందీప్, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ గులాం మొయినొద్దీన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వేణు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని పి.జ్యోతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాస్, ప్రాథమిక పశువుల వైద్యశాలలో డాక్టర్ రాకేష్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్, బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు బండ నరసింహ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామాల ప్రత్యేక అధికారులు, ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు మువ్వన్నెల జెండా ఎగురవేసి స్వాతంత్ర్య పోరాటానికి పాటుపడిన మహనీయులను గుర్తు చేసుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ప లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు పట్టణంలోని పలు వార్డుల్లో హర్ ఘర్ తిరంగా జెండా పండుగను నిర్వహించి తదనంతరం చౌరస్తా వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో కొక్కు గంగాధర్ మాట్లాడుతూ భారత దేశంలో నరేంద్ర మోడీ గారికి పరిపాలన లో మన దేశం సుభిక్షంగా ఉందని దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని యువతలో దేశభక్తి పెంపొందించుకోవాలని ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ రాజ్యాంగం గొప్పది

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో స్వాతంత్ర దినోత్సవ



వేడుకలలో ఎస్సీ ఎస్టి మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీమంత్రి జీవన్ రెడ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ...ఆనాడు దేశ స్వాతంత్రం కొరకు ఎందరో మహానుభావులు వారి ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్నటువంటి యొక్క భారతావని ఇంత పటిష్టంగా సమగ్రతగా ప్రపంచ దేశాల కల్లా అగ్రదేశంగా ముందుకు వెళుతుంది అంటే దానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగమే అని చెప్పక తప్పదుఈనాటికి ప్రపంచ దేశాలలో ప్రజా స్వామ్యుత పరంగా కానీ రాజ్యాంగ పరంగా కానీ భారత దేశం అగ్రగామిగా నిలుస్తున్నందుకు యావత్ భారత సమాజాన్ని అభినందించక తప్పదుభారతదేశంపై పొరుగు దేశాలు ఎన్ని కుట్రలు పన్నిన కానీ భారతదేశ సమగ్రంగా నిలబడడంతో పాటు రాజకీయాలకు అతీతంగా పహేల్గాం ఉగ్రవాద దాడి సందర్భంగా ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం చేపట్టేటువంటి ప్రతి సైనిక చర్యను సమర్థించే విధంగా ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రవాదులను అనిచివేయబడే విధంగా ముందుకు పోవడానికి ఆత్మస్థైర్యాన్ని నింపడం లోపల ముందు నిలిచినందుకు రాహుల్ గాంధీ గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానుఆనాడు శ్రీమతి ఇందిరా గాంధీ ఇటువంటి పరిస్థితులలో పాకిస్తాన్ మళ్లీ తిరిగి తల ఎత్తకుండా రెండు ముక్కలుగా చేయడం బంగ్లాదేశ్ ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ రోజుకు భారతదేశం ప్రతిష్టకంగా ఉందిఆపరేషన్ సింధూర్ కేవలం పహేల్గాం మట్టుపెట్టే వరకే పరిమితం కాకుండా పాకిస్తాన్ మళ్లీ భారతదేశం వైపు కన్నెత్తి చూడకుండా అనిచి వేయాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నది ఆ దిశగా ఆపరేషన్ సింధూర్ కొనసాగింపు చెయ్యాలని ఉగ్రవాదం అనేది ఈ ప్రజాస్వామ్యానికి తీరని ముప్పు ఉగ్రవాదాన్ని అణచివేయడం కొరకు మనం అందరం సంసిద్ధంగా ఉండాలిభారతదేశ సౌర భౌమాధికారాన్ని కొనసాగింపు చేయడం లోపల ఏ ఇతర దేశస్తుల జోక్యాన్ని మనం సహించేది లేదుఎంత అగ్ర దేశం అయిన భారత సౌర భౌమాధికారాన్ని మించింది మనకి ఏమీ లేదు ఆ దిశగా భారత ప్రభుత్వం ముందుకు పోవాలిదేశ సమగ్రతతో పాటుగా సామాజిక న్యాయం కూడా ప్రధానంసామాజిక న్యాయం కల్పన లో భాగంగా ఫెడరల్ సిస్టంలో భాగంగా రాష్ట్రాలకు ఉండేటువంటి స్వయం ప్రతిపత్తి రాష్ట్రాలలో ఉండేటువంటి సామాజిక వెనుకబాటు తనాన్ని రూపుమాపే విధంగా వారికి ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అందింపచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి చర్యల అమలుకు భారత ప్రభుత్వం సహకరించాల్సిన ఆవిష్యకత ఉందితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ పరంగా దళితులకు గిరిజనులకు జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ ఫలాలు కల్పింప చేయడం జరుగుతుందో సామాజిక వెనుకబాటు తనానికి వెనకబడ్డ వర్గాలకు కూడా రాజ్యాధికారం కల్పనలలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42!! రిజర్వేషన్ కల్పింపచేయాలని సంకల్పం విధంగా ఉద్యోగాలలో కూడా సామాజిక వెనుకబాటు తనానికి గురవుతున్నటువంటి ఓ బి సి 42 శాతం రిజర్వేషన్ కల్పనకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని భారత ప్రభుత్వం గౌరవించి అనుమతుల మంజూరి చేయాలని 9 వ షెడ్యూల్ లో చేర్చి రాజ్యాంగపరంగా రక్షణ కల్పించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రం తెలంగాణ రాష్ట్రంలోనే ఆగ్రగామి నిలిచేవిదంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ముఖ్యంగా మన ప్రాంత వాస్తవ్యులు మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శాసన సభ్యులుగా ఎంపిక కావడంతోనే ఈ ప్రాంత సమగ్రత అభివృద్ధి కొరకు పాటుపడడం తెలంగాణ ప్రభుత్వం వారికి మంత్రిగా కూడా బాధ్యతలు అప్పజెప్పడం హర్షించదగ్గ విషయం వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా రాష్ట్రంలో వారు నిర్వహిస్తున్న శాఖ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల ఈ నాలుగు శాఖలు ప్రధానం అయినటువంటివి సమాజంలో అత్యధికంగా ప్రభుత్వ సంక్షేమాలకు అర్హత ఎవరు కలిగి ఉంటారు అంటే దళితులు గిరిజనులు వికలాంగులు మైనార్టీ అల్ప సంఖ్య వర్గాలు అని చెప్పక తప్పదు ఉన్నారుఅభివృద్ధిలో పాటుపడే అవకాశం తెలంగాణ ప్రభుత్వం మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ కి కల్పింప చేయడం మనందరికీ గౌరవ కారణంగా భావిస్తున్న వారు రాబోయేటువంటి మూడు సంవత్సరాలు కాలంలో జగిత్యాల జిల్లాను అభివృద్ధి పదంలో సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపే విధంగా వారు ముందుకు సాగాలని హృదయపూర్వకంగా ఆ భగవంతున్ని కోరుతున్నాను అన్నారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా పథకాలు రూపొందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు 22వ రోజు ఆలయంలో ఘనంగా సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం హనుమాన్ చాలీసా పల్లకి సేవ ఊంజల్ సేవ, ఘనంగా నిర్వహించారు అనంతరం నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమోషన్లు కొనసాగించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బిఈడి అర్హత కలిగిన జీఎస్టీ ఉపాధ్యాయులకు పి ఎస్ హెచ్ ఎం ప్రమోషన్ ఇవ్వడానికి జీవో నెంబర్ 11 మరియు12లను సవరణ చేసి ప్రమోషన్లు కొనసాగించాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని శుక్రవారం స్థానిక శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ గనీ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయినపల్లి ప్రసాదరావు కొలువుల శ్రీనివాస్ దేవరకొండ శ్రీనివాస్ జిక్కిలేటి శ్రీనివాస్ అంగడి రవి రాచకొండ హరికృష్ణ దువ్వ రవి మొదలగువారు పాల్గొన్నారు.

## హస్తకళమేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ శ్రీ శుభమస్తు కన్వెన్షన్ హాల్ టౌన్ హాల్ లోశ్రీ ఉషోదయ చేనేత హస్తకళ మేళ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారుఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత హస్త కళలను ప్రజలు ఆదరించాలి. .చేనేత హస్త కళా మేళా ను ప్రజలు ఉపయోగించు కోవాలి...జగిత్యాల పట్టణ టౌన్ హాల్ ను గతంలో నిరక్ష్యాన్లికి గురై నిరుపయోగంగా ఉంది అని,ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత టౌన్ హాల్ ను అభివృద్ధి చేసి,నేడు ఉపయోగం లోకి తీసుకురావడం జరిగింది అని,నేడు జగిత్యాల మున్సిపల్ కు ఆర్థికంగా దోహదపడుతుంది అన్నారు.చేనేత హస్త కళలను ప్రోత్సహించడం ద్వారా నేతన్నలకు భరోసా కలుగుతుంది అన్నారు. వెంట నాయకులు గిరి నాగభూషణం , చెన్న కేశవ,డాక్టర్ శశికాంత్ రెడ్డి ,శేఖర్, భోగ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యు త్ శాఖ లో ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న సతీష్

బీర్ పూర్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి చెందిన విద్యుత్ లైన్మెన్ సతీష్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖలో సతీష్ అందించిన సేవలకు గాను విద్యుత్ శాఖ ఉత్తమ ఉద్యోగిగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ సుదర్శన్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు,సహోద్యోగులు లైన్మెన్ సతీష్ ని అభినందించారు. ఇప్పటివరకు తను విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తిస్తు పలు అవార్డ్స్ తీసుకున్నట్లు లైన్మెన్ సతీష్ తెలిపారు. బీర్పూర్ లైన్మెన్ గా ప్రశంస పత్రం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యుత్ సేవలలో ప్రజలకు ఎలాంటి అంతరాయం ఏర్పడిన తనకి సమాచారం ఇవ్వాలని సాధ్యమైనంత త్వరగా సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## విధుల్లో ప్రతిభ సమాజానికి స్ఫూర్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ ప్రగతి భవన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం దేశభక్తి గీతాలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంలో విధుల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన 130 మంది ఉద్యోగులను ప్రత్యేకంగా సత్కరించారు.సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి గౌరవించడం ద్వారా, కృషికి లభించే గుర్తింపుని ప్రతిబింబించారు.ఆయన మాట్లాడుతూ, విధి నిర్వర్తనలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు వస్తుందని, ఆ గుర్తింపే మరింత కృషి చేసేందుకు ప్రేరణగా మారుతుందని అన్నారు. ప్రతిభతో పాటు నిబద్ధత, నిజాయితీతో పని చేసే ఉద్యోగులు సంస్థకు మాత్రమే కాకుండా సమాజానికీ ఆదర్శప్రాయులు అవుతారని ఆయన స్పష్టం చేశారు.ఉద్యోగులు తమ పనిని కేవలం వృత్తిగా కాకుండా సేవగా భావించి నిర్వర్తిస్తే, అది సమాజ ప్రగతికి దోహదం చేస్తుందని సుదర్శనం సూచించారు. ప్రశంసా పత్రం ఒక గుర్తింపే కాకుండా, భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పనితీరును ప్రోత్సహించే ప్రేరణా పత్రం కావాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా సత్కారం పొందిన ఉద్యోగులు, తాము సంస్థకు ఇచ్చిన సేవకు లభించిన ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని భావోద్వేగంగా తెలియజేశారు.స్వాతంత్ర్య దినోత్సవం వంటి చారిత్రాత్మక సందర్భంలో, సేవా భావంతో కృషి చేసిన వారిని గౌరవించడం ద్వారా, సమాజంలో శ్రద్ధ, శ్రమ, సత్యనిష్ఠలకు విలువనిచ్చే సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇది మరెందరో ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సైబర్ నేరాలపై అవగాహన

ఎస్సై ప్రశాంత్ రెడ్డి

కొనరావుపేట ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో పోలీస్ మీకోసం అనే కార్యక్రమాన్ని ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, డయల్ 100 వినియోగం, మహిళా భద్రత, సైబర్ భద్రత సూచనలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్, సంచార్ సాథి వెబ్‌పోర్టల్, సిఈఐఆర్ పోర్టల్ తదితర అంశాలపై ఎస్సై అవగాహన కల్పించారు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, ఫైర్ సర్వీసెస్ 101, మాదక ద్రవ్యాల ముప్పు, ట్రాఫిక్ రూల్స్, మోసపూరిత కాల్స్,ఓటీపీ మోసాల నివారణ, సోషల్ మీడియా జాగ్రత్తలు తదితర వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న శ్రీనివాస్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం లో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నేరెళ్ల 10 గ్రామాలతో కలుపుకొని విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పొలాస శ్రీనివాస్ కి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్సీ సుదర్శనం చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు ఎస్సీ సుదర్శనం మాట్లాడుతూ స్వతంత్ర దినం మంచి రోజు నాడు ప్రభుత్వ అధికారుల సేవను గుర్తించడం గర్వకారణం అన్నారు పొలాస శ్రీనివాస్ మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉంది సేవలను గుర్తించి జిల్లా అధికారుల చేత ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



బుగ్గారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తిరుపతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అబ్జల్ మీయా, పోలీస్ స్టేషన్ లో ఎస్సై సతీష్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి అక్షి త, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు వేముల సుభాష్, బుగ్గారం గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ సెక్రెటరీ అక్బర్, జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాబు రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, నాయకులు జంగ శ్రీనివాస్, పెద్ద నవేణీ శంకర్ తాడేపు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఒ భవన్ లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల టిఎన్జిఒ జిల్లా శాఖ కార్యాలయం లో శుక్రవారం టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టీఎన్జీఒ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, రూరల్ తహసీల్దార్ అరుణ్, సంఘ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రాజేందర్, రవి కుమార్, రాజేశం, సుగుణాకర్, ప్రమోద్, శైలజ, శ్రావణి, శ్రీనివాస్, హన్మంత రెడ్డి, విశ్వనాథం, ప్రకాష్, యాకూబ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో యూరియా కోసం చెప్పుల క్యూ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం సింగిల్ విండో కార్యాలయం ఎదుట చెప్పులతో క్యూ కట్టారు. వర్షాకాలం ప్రారంభమైన యూరియా కోసం తిప్పలు తప్పడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుండి రైతులు కార్యాలయం ఎదుట నిరీక్షి ంచి సహనం కోల్పోవడంతో చెప్పులు క్యూలో పెట్టి వెళ్లారు. నాలుగు లారీలకు డీడీలు చెల్లిస్తే సగం లారీ యూరియా వచ్చి రైతులంతా ఒకేసారి కార్యాలయానికి రావడంతో సమస్య ఉత్పన్నమైందని సింగిల్ విండో సీఈవో రాజయ్య ఈ సందర్భంగా తెలిపారు.

## ఉత్తమ సేవలకు తహసిల్దార్‌కు ప్రశంస పత్రం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలో ఉత్తమ సేవలందిస్తున్న తహసిల్దార్ మారుతి రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో తహసిల్దార్ కు ప్రశంస పత్రాన్ని ప్రధానం చేశారు. ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం పొందిన తహసిల్దార్ కు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి లతోపాటు రెవెన్యూ సిబ్బంది ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:





భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన యమధర్మరాజు ఆలయంలో శుక్రవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో అర్చకులు స్వామివారికి పురుష సూక్తం,శ్రీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం,ఆయుష్య హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హారతి మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు నృసింహ స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు

# పర్యాటకంగా పెద్దపల్లి అభివృద్ధికి కృషి

- రూ.6కోట్లతో త్వరలో సబ్బితం జలపాతం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- రూ.55లక్షలతో ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయం ప్రారంభం
- రూ.32లక్షల నిధులతో సిసి రోడ్లు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పర్యాటకంగా పెద్దపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్నానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితంలో గ్రామంలో శుక్రవారం రూ.55 లక్షలతో చేపట్టిన ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడీర్గ్స్ అందించి, ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు. అదేవిధంగా రూ.32 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రూ.6కోట్లతో త్వరలో సబ్బితం జలపాతం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని, ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని పనులు సకాలంలో ప్రారంభించి పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు రేవంత్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగు పరచడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6కోట్లు నిధులు మంజూరు చేయించానని, రోడ్డు కోసం కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజయరమణ రావును నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డిఫ్ఓ శివయ్య, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సతీష్ కుమార్, కల్వచర్ల సెక్షన్ అధికారి అమీరుద్దీన్, సబ్బితం జోన్ బీట్ అధికారి మాధురి, గ్రామ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బండారి రాంమూర్తి, సందనవేన రాజేందర్, కలబోయిన మహేందర్, ఆడెపు వెంకటేష్, గంట రమేష్, చందా శంకర్, నూనె రమేష్, గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్, గుర్రాల రాజు తదితరులున్నారు.

## పది విద్యార్థులకు ఆర్థిక సహాయం

**సుల్తానాబాద్,ప్రభాతవార్త:**



మృతి చెందిన తోటి స్నేహితులు రాహుల్, సాయి జ్ఞాపకార్థం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పూసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులు మండల స్థాయి లో మొదటి, రెండోవ రాంకు పొందిన బూతగడ్డ గాయత్రికి 2 వేలు, మేకల శ్రీజకు వెయ్యి రూపాయలు నగదు అందించారు.

## మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్,ప్రభాతవార్త:**



మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిని శ్రీ మాల, తహశీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ లో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ సిరిమల్లె మహేష్, స్థానిక పోలీసు స్టేషన్ లో ఎస్సై వెంకటేష్, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ కార్యాయలం లో మండల వ్యవసాయాధికారి నాగార్జున, ఐకెపి కార్యాయలంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు త్యూడ్ల మోనిక, పశువైద్య కేంద్రంలో పశు వైద్యులు గండు సురేష్, కేడీసీసీ బ్యాంకు లో మేనేజర్ కరుణశ్రీ, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ ఆరిఫ్ హుస్సేన్,ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు వాడవాడలా జెండాలను ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, ఏపీవో మంజుల, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, సీతవో కొల్లేటి శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం పైన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వర్ణ ,ఎంపీఓ నూరి,ఏపీవో సదానందం,సూపరింటెండెంట్ వాణిశ్రీ,నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్,పోలీస్ సిబ్బంది,వివిధ శాఖలకు చెందిన అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే చోట మూడు జెండాలు ఆవిష్కరణ

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఒక జెండా, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఒక జెండా,గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఒక జెండాను, మూడు కలిపి ఒకే చోట జెండాలను ఆవిష్కరించడం చూపరులను ఆకట్టుకుంటుంది.ఈ కార్యక్రమంలో సొసైటీ సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, గ్రంథాలయ అధికారి మోళి ఈ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.

## ప్రశంసా పత్రం అందుకున్న జూలపల్లి ఎస్ఐ

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ ఎస్సై సిహెచ్.సనత్ కుమార్ ప్రశంసా పత్రం అందుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ సమక్షంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శుక్రవారం ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.పోలీసు శాఖలో ఎస్ఐ సీహెచ్.సనత్ కుమార్ అందించిన సేవలకు గాను ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై సనత్ కుమార్ కు పలువురు అభినందనలు తెలిపారు

## రక్తదాతకు ప్రశంస పత్రం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



తాను పుట్టి, పెరిగింది కోల్ బెల్ట్ ప్రాంత మైన గోదావరిఖనిలో.. ప్రస్తుతం తన తల్లి జన్మస్థలంలో స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు. 2006 నుండి రక్తం అవసరత లో ఉన్నవారికి.. కులమత భేదాలకు అతీతంగా.. మానవ దృక్పథంతో రక్తదానం చేయడం ప్రారంభించాడు. 2025 ఆగస్టు నాటికి 23 సార్లు తన రక్తాన్ని దానం చేశాడు. తాను చేయడమే కాకుండా ఇతరులు సైతం సామాజిక సేవలో కొనసాగాలని పిలుపునిస్తూ.. ఇతరుల చేత రక్త దానం చేయిస్తున్నారు. గ్రామస్థాయిలో అవసరతలో ఉన్నపోట మినీ మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తూ.. డాక్టర్స్ చేత పరీక్షలు చేసి, వారి సూచనల మేరకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. తన సేవలను, పరిశీలించిన పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అతన్ని ప్రశంసించి, ప్రోత్స హించడం కోసం.. స్వాతంత్ర దినోత్సవం శుక్రవారం నాడు నిర్వహించిన ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమంలో పల్లె శాంతిరాజ్ పేరును పరిగణలోకి తీసుకున్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ స్వాతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమంలో పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగాపల్లె శాంతిరాజును పలువురు ప్రాత్రికేయులు, పెద్దపెల్లి జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు, యువత, దళిత మేధావులు.. తమ గ్రామానికి మంచి పేరు తీసుకుని వస్తున్నందుకు హనుమంతుని పేటకు చెందిన పలువురు పెద్దలు ఆయనను అభినందించారు.పల్లె శాంతిరాజ్ సామాజిక సేవతోపాటు.. మరోవైపు "దేశ స్వేచ్ఛ " అనే పక్షపత్రిక సంపాదకీయునిగా ఆయన కొనసాగడం గమనీయం.

## ఓదెల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**ఓదెల ప్రభాతవార్త.** ఓదెల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఫణి సుదర్శన్, గౌరవ అధ్యక్షులు కొమురయ్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చెరుకు శంకర్, ఎండి షబీర్, ప్రధాన కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి, కార్యదర్శి అంబాల కుమార్, రావుల రాజు, కోశాధికారి బండారి వినోద్, సహాయ కార్యదర్శి తోటపల్లి మహేష్, బ్రహ్మాండ్లపల్లి చారి, తోకల మహేందర్, సల్వాల ప్రశాంత్, రాచర్ల తిరుపతి, ముఖ్య సలహాదారులుగా పరిపాటి దేవేందర్ రెడ్డి, గోవిందుల రామస్వామి, ఉప్పుల శ్రీనివాస్, ఐరుకుల్ల వీరేశం, కార్యవర్గ సభ్యులు నల్లగొని వెంకటేష్, వంగ మహేష్, తాళ్ళపల్లి రాజేందర్, క్యాతం రమేష్, బండారి రాజు కుమార్, రాపోలు రాజు, కాల్వల సంజీవ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్ ,ప్రభాతవార్త:**



79 వ స్వాతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకొని మండల కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక మున్సిఫ్ కోర్టులో న్యాయమూర్తి గణేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.తహశీల్దార్ కార్యాలయంలో బషీరోద్దీన్, మున్సిపల్ కార్యాలయం ముందు, కార్యాలయ ఆవరణలో కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దివ్యదర్శన్ రావు, పోలీస్‌స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి,సింగిల్ విండో సొసైటీ లో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.